విశాలాంధ్ర
గుంటూరు జిల్లా

1 నుంచి వేసవి సెలవులు

విశాలాంధ్ర-గుంటూరు: ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఆదేశానుసారం రాష్ట్ర ప్రభుత్వ సిలబస్‌ను అమలు చేసే అన్ని యాజమాన్య పాఠశాలలకు 2023 మే 1 నుంచి 2023 జూన్ 11వ తేది వరకు వేసవి సెలవులు ప్రకటించినట్లు డీఈఓ పి.శైలజ ఒక ప్రకటనలో తెలిపారు. తిరిగి మరలా కొత్త విద్యా సంవత్సరం 2023 జూన్ 12 నుంచి పాఠశాలలు పున:ప్రారంభమౌతాయని చెప్పారు.

రమేష్‌కు ప్రజానాట్యమండలి నివాళి

విశాలాంధ్ర- అమరా వతి: వెనుకబడిన వర్గాల సమస్యల పరి ష్కారం కోసం పని చేస్తూ విలేఖరిగా సామాజిక వర్గాలకు అండదండలిస్తూ అతి చిన్న వయసులో అనారోగ్యంతో మృతిచెందిన అన్నంగి రమేష్(42)కి ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి బైరాపట్నం రామకృష్ణ, నాయి బ్రాహ్మణ సేవా సంఘం అమరావతి మండల అధ్యక్షులు ఉంగుటూరు నిబర్ధి, అమరావతి పట్టణ ఉపాధ్యక్షులు బంధం రావూరి వెంకటేశ్వర్లు, నాదెండ్ల మల్లితో పాటు బీసీ వర్గ నాయకులు తదితరులు రమేష్ బాబు భౌతికకాయాన్ని సంద ర్శించి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు సాను భూతి తెలి యజేశారు. ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడుని కడసారి చూసేందుకు మిత్రబృందంతో పాటు బి.శ్రీనివాసరావు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు వచ్చి రమేష్‌కు నివాళులర్పించారు.

కార్గో బిజినెస్ అవగాహన సదస్సు

విశాలాంధ్ర-తెనాలి: తెనాలి ఆర్‌టిసి డిపోలోని గ్యారేజ్ హాలులో గురువారం ఆర్‌టిసి అన్ని యూనియన్లతో అవగాహన సమావేశం నిర్వహించారు. డిపో మేనేజర్ రాజశేఖర్ అధ్యక్షత వహించారు. గుంటూరు రీజనల్ మేనేజర్ జి. విజయ్ గీత మాట్లాడుతూ ఆర్‌టిసిలో ఉద్యోగం చేసే ప్రతిఒక్కరూ ఆర్‌టిసికి ఆదాయం వచ్చేందుకు నిరంతర కృషి చేయాలన్నారు. ఉద్యోగులు తమ వంతు శ్రమించి ఆర్‌టిసిని కొంత వరకు లాభాల బాటలో పయనింప చేయడం హర్షనీయమన్నారు. గౌరవ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జాన్ మాట్లాడుతూ ఆర్‌టిసి అభివృద్ధికి కృషి చేస్తున్న అందరికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కార్గో బిజినెస్ గురించి సిబ్బందికి వివరించారు. ఆర్‌టిసిలో అధ్యధిక ఆదాయం సాధించిన కండక్టర్లకు, కెయంపియల్ సాధించిన డ్రైవర్లకు, గ్యారేజ్ సిబ్బందికి ప్రోత్సాహక పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో మెకానికల్ ఇన్‌ఛార్జి ఐజె ప్రసాద్, డిపో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్ విద్యాసంస్థలను సీజ్ చేయాలి

విశాలాంధ్ర-తెనాలి: కార్పొరేట్ విద్యా సంస్థలు విద్యను వ్యాపారం చేస్తూ విద్యపేరుతో విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర నుండి అధికంగా ఫీజులు వసూలు చేయడం సమంజసం కాదని అలా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గురువారం తెనాలి సిపిఐ కార్యాలయంలో ఎఐయస్ఎఫ్ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. జిల్లా అధ్యక్షులు పాశం వెంకటేష్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా కార్పొరేట్ విద్యాసంస్థలు ఇంటర్మీడియట్ బోర్డు రూల్స్ పాటించకుండా అనుమతులు లేని భవనాలలో కళాశాలలను, పాఠశాలలను నిర్వహిస్తున్నారని ఇది సహించరానిదని అన్నారు. జిల్లా కార్యదర్శి బిందెల నాసర్‌జీ మాట్లాడుతూ వేసవి సెలవల్లో కూడా కళాశాలలు నిర్వహిస్తున్నారని అది విద్యార్థుల మానసిక ఒత్తిడికి గురవుతుందని వాపోయారు. తక్షణమే అధికారులు విద్యాసంస్థలను తనిఖీ చేసి విద్యార్థులకు న్యాయం చేకూర్చాలన్నారు. ఎఐయస్ఎఫ్ నిర్వహిస్తున్న మోడల్ ఎంసెట్‌ను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సగరులకు నామినేట్ పోస్టులలో ప్రాధాన్యత ఇవ్వాలి

విశాలాంధ్ర- మంగళ గిరి: మంగళగిరి భగీ రథ సేవా ట్రస్ట్ కార్యా లయంలో సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో గురు వారం భగీరథ మహర్షి జయంతి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ట్రస్ట్ ప్రతినిధులు భగీరథ మహర్షికి పూజలు నిర్వహించారు. అనంతరం ట్రస్ట్ చైర్మన్ పందేటి సాంబశివరావు మాట్లాడుతూ రాష్ట్రంలో సగరులు ఆర్థికంగా, రాజకీయంగా వెనుకబడిపోయారని సగరులను బీసీ డీ నుంచి ఏ కి మార్చి ప్రభుత్వం సగరులను ఆదుకోవాలన్నారు. నామినేటెడ్ పోస్టులలో ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డి మంగళగిరి నగరంలో సగరులను గుర్తించి సగరుల కమ్యూనిటీ హాలుకు స్థలము కేటాయించి, సుమారు రూ.70 లక్షల నిధులు మంజూరు చేయించి హాల్ నిర్మాణం చేయించడం అభినందనీయమన్నారు. సగర ప్రముఖులు కర్నాటి శివ సత్యనారాయణ, నంగళం ప్రసాద్, జూట్రు ఏడుకొండలు, కగ్గా శ్రీను, కలవకొల్లు గోపి బాబు, నక్కా మహేష్, గండికోట వీరరాఘవులు తదితరులు పాల్గొన్నారు.

మర్రిపాలెంలో గడప గడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర-యడ్లపాడు: యడ్లపాడు మండలం మర్రిపాలెం గ్రామంలో గురువారం సాయంత్రం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్య శాఖా మంత్రి విడుదల రజిని పాల్గొని ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ప్రజలకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ఇంటి ఇంటికి తిరిగి వివరించారు. పథకాల అమలు తీరుతెన్నులు గూర్చి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు రాచమంటి చింతారావు, వడ్డేపల్లి నరసింహారావు పాల్గొన్నారు.

'కాంప్రెహెన్సీవ్ అబార్షన్ కేర్'పై శిక్షణ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం: ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ వారి ఆదేశాల మేరకు కొత్తగా నియమితులైన ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాదికారులకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి (డిఎంహెచ్ఓ) డాక్టర్ శ్రవణ్‌బాబు ఆధ్వర్యంలో గుంటూరు ప్రభుత్వ సమగ్ర (జీజీహెచ్) ఆసుపత్రి నందు 'కాంప్రెహేన్సివ్ అబార్షన్ కేర్' పై జరిగే మూడు రోజుల శిక్షణా కార్యక్రమంలో భాగంగా గురువారం మూడవ బ్యాచ్‌కు శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణా కార్యక్రమం నందు ప్రమాదకరమైన గర్భిణీలకు...అవాంచిత గర్భములు దాల్చిన వారికి.. గర్భస్థ శిసువు అంగవైల్యం ఉన్నపుడు...అవివాహిత స్త్రీ గర్భం దాల్చినపుడు...తల్లి ప్రాణానికి ప్రమాదం ఉన్నపుడు...టీనేజ్ వయస్సులో గర్భం దాల్చినపుడు... రేప్‌కు గురి అయినపుడు.. సామజిక కారణాల వలన తల్లి గర్భం వద్దనుకున్న గర్భములను 1971-72 ఎంటీపీ చట్టం ద్వారా అబార్షన్ చేయుటకు అవకాశం ఉన్నందున సురక్షితంగా తల్లికి ఏవిధమైన ఆరోగ్య సమస్యలు రాకుండా అబార్షన్ చేయుటకు, నైపుణ్యం, మెలకువలపై శిక్షణ ఇవ్వటం జరిగింది. ఈ శిక్షణ డాక్టర్ సుబ్బరాజు పర్యవేక్షణలో ప్రొఫెసర్ డాక్టర్ జయంతి, ప్రొఫెసర్ డాక్టర్ షర్మిల, ప్రొఫెసర్ డాక్టర్ రజని కుమారి శిక్షణ ఇచ్చారు.

బీజేపీని గద్దె దింపుదాం... దేశ సమైక్యతను కాపాడుదాం

విశాలాంధ్ర-గుంటూరు: ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న నరేంద్ర మోదీ ప్రభుత్వాన్ని గద్దె దింపి దేశ సమైఖ్యతను కాపాడుకుందామని సీపీఐ, సీపీఎం నగర కార్యదర్శులు కోట మాల్యాద్రి, కె.నళినీకాంత్‌లు పిలుపునిచ్చారు. ప్రచార భేరి కార్యక్రమంలో భాగంగా గురువారం గుంటూరు పరమాయకుంట, మంగళ్‌దాస్ నగర్‌లో సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో ప్రచార యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా కోట మాల్యాద్రి, నళినీకాంత్‌లు మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని, ప్రతి వ్యక్తి గొంతెత్తి కేంద్ర ప్రభుత్వ దుర్మార్గాలను నిలదీయాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. ఒక వైపు ప్రజల మధ్య మత విద్వేషపు చిచ్చు రాజేస్తూ... మరొవైపు దేశ సంపదను అదానీ, అంబానీలకు దోచిపెడుతుందని బీజేపీ ప్రభుత్వ విధానాలను తీవ్రంగా విమర్శించారు. ఈ నేపథ్యంలో జాతీయోధ్యమ స్ఫూర్తితో మళ్ళీ ఉద్యమించాల్సిన సమయం వచ్చిందని అన్నారు. నరేంద్ర మోదీ అధికారం చేపట్టే సమయంలో ఇచ్చిన ఏ ఒక్క హామీని నేటికి అమలు చేయలేదని మండిపడ్డారు. పైగా సంస్కరణల పేరుతో ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మన రాష్ట్రానికి సైతం మోదీ చేస్తున్న ద్రోహం అంతాఇంతా కాదని అన్నారు. ఈ నేపథ్యంలో దేశ సమైఖ్యత, సమగ్రత, రాజ్యాంగ విలువల పరిరక్షణ కోసం రానున్న ఎన్నికలలో మోదీ ప్రభుత్వాన్ని గద్దెదించేందుకు ప్రజలు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు ఆకిటి అరుణ్‌కుమార్, చల్లా మరియదాసు, నూతలపాటి చిన్న, జగన్నాథం, బి.వెంకటేశ్వర రెడ్డి, జంగాల చైతన్య, సీపీఎం నాయకులు శ్రీనివాస్, నికల్సన్, ముత్యాలరావు, కాశిం, భాష తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో విజ్ఞాన్ విజయభేరి

విశాలాంధ్ర-గుంటూరు: ఇంటర్ ఫలితాల్లో తమ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని విజ్ఞాన్ విద్యాసంస్థల సమన్వయకర్త గుదిమెళ్ల శ్రీకూర్మనాథ్ బుధవారం తెలిపారు. విజ్ఞాన్ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ జె.మోహనరావు మాట్లాడుతూ ఏపీ ప్రభుత్వ విద్యా శాఖ విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో తమ కళాశాలకు చెందిన రెండో సంవత్సరం విద్యార్థులు కేవీఎల్ విష్ణువర్ధన్(988), జి.విష్ణువర్ధన్ బాబు(987), కె.వెంకట శివ ప్రణయ్(986), ఆర్.శివకుమార్(985), ఎమ్.వరుణ్(985), పి.బాలాజీ(985), జె.అజయ్ కుమార్(985), కేఎస్ఎమ్‌హెచ్ శశాంక్(983), ఎం.పవన్ సాయి(982), ఏ.తరుణ్ మాధవ్(981), కేహెచ్ వర్ధన్ చౌదరి(981), డి.నీరజ్‌బాబు(980), టి.వెంకట రమణ(980) మార్కులు సాధించారన్నారు. మొదటి సంవత్సరం విద్యార్థుల్లో టి.సంజయ్ తేజ(463), ఏ.రోహన్(463), టీసీ చంద్రశేఖర్(463), ఐ.హనీత్(462), కె.నాగసాయి(462), ఎస్.అరవింద్ కుమార్(462), జీడీవీజీ పుల్లారెడ్డి(462), ఎమ్.వివేక్ పూజిత్ కుమార్(462), బి.హేమంత్(462), సీహెచ్ వెంకట ఉదయ్ ఆదిత్య(462), బి.యోగ విజయ్ కుమార్(462), జి.శశిధర్, పి.కౌశిక్ సాయి కుమార్(462), వై.లక్ష్మీపతి(462) మార్కులు సాధించారని వివరించారు. మొదటి సంవత్సరం విద్యార్థుల్లో 450కు పైగా మార్కులు 148 మంది సాధించారని, రెండో సంవత్సరం విద్యార్థుల్లో 950కి పైగా మార్కులు 133 మంది సాధించారని తెలియజేసారు.

వీజే విద్యార్థుల విజయభేరి

విశాలాంధ్ర-మంగళగిరి: రాష్ట్ర ప్రభుత్వ ఇంటర్మీడియట్ విద్యా మండలి బుధవారం ప్రకటించిన ఫలితాలలో మంగళగిరి వి.జె. కాలేజీ విద్యార్థులు ప్రతిభ కనబరిచారని కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ ప్రెగడ రాజశేఖర్ తెలిపారు. ఎంపీసీ విభాగంలో తాటి ప్రవల్లిక 986 మార్కులు సాధించి మంగళగిరి మండలంలో ప్రథమ స్థానంలో నిలిచిందని చెప్పారు. సీనియర్ ఎంపీసీ విద్యార్థిని ఆకురాతి శైలి(984), పయ్యావుల సుమాలిక(980), సీనియర్ బైపీసీ విభాగంలో కాట్రు ఏకలవ్యశ్రీ(964), ఉప్పాల భవ్య శ్రీ(918), గౌరీనేని జ్యోతి శ్రీ(913), సీనియర్ ఎంఈసీ విభాగంలో షేక్ నబీషా బేగం(960), శరందాసు హేమ ప్రియ(959), తిరుమలశెట్టి మౌనిక(947), సీనియర్ సీఈసీ విభాగంలో పెయ్యల శ్యామల(947), నల్లగొర్ల అమర్నాథ్(943), మహంకాళి భాను(920), జూనియర్ ఎంపీసీ విభాగంలో గుంటి మోహన్ సాయి బాలాజీ (460), రామనాథం తిరుమల శేష సాయి(457), పోతర్లంక డింపుల్ శ్రీవిద్య (457), గంజి గౌమిక(456), జూనియర్ బైపీసీ విభాగంలో షేక్ హుస్నా హమీద (421), జూనియర్ ఎంఈసీ విభాగంలో ఆకుల జశ్విత(482), జూనియర్ సీఈసీ విభాగంలో పాతి నేహశ్రీ(433) మార్కులు సాధించారని కళాశాల ప్రిన్సిపల్ ఆవ్వారు సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ గంజి లక్ష్మి, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ నాదెళ్ల శ్రీనివాసరావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాలలో భాష్యం విద్యార్థుల సత్తా

విశాలాంధ్ర-గుంటూరు: ఇంటర్ పరీక్షా ఫలితాలలో భాష్యం విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలను సాధించారని భాష్యం విద్యాసంస్థల చైర్మన్ భాష్యం రామకృష్ణ తెలిపారు. ఇంటర్ ఫలితాల్లో జూనియర్ ఎంపీసీ విభాగంలో భాష్యం ఐఐటీ జేఈఈ అకాడమీ విద్యార్థులు కె.మోహగాయత్రి, సీహెచ్ కీర్తి, జి.చంద్రలేఖ్య, వి.భాస్కర పద్మావతి, ఎ.శశిస్తుతిక, సీహెచ్ కనకవర్షిణి, జి.ప్రీతికచౌదరి, కె.హాసినిదేవి, జి.ప్రణయిలు 470 మార్కులకు గాను 465 మార్కులు సాధించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచారన్నారు. మొత్తం 116 మంది విద్యార్థులు 460కి పైగా మార్కులు సాధించారన్నారు. సీనియర్ ఎంపీసీ విభాగంలో ఎ.విష్ణువర్ధిని 1000 మార్కులకు గాను 991 మార్కులు, టి.హేమలత 990, సీహెచ్ లక్ష్మీసాహితి 990, జి.లిఖిత 990 మార్కులు సాధించారన్నారు. మొత్తం 34 మంది విద్యార్థులు 980కి పైగా మార్కులు సాధించారని వివరించారు. అదేవిధంగా జూనియర్ బైపీసీ విభాగంలో భాష్యం మెడెక్స్ విద్యార్థులు ఎం.త్రిష 440 మార్కులకు గాను 434 మార్కులు, ఎహెచ్ లాలిత్య, ఎన్.రక్షిత, కె.సుమన్విత, జి.జ్ఞానలక్ష్మీచందన, టి.వర్షితలు 433 మార్కులు సాధించారని తెలిపారు. మొత్తం 14 మంది విద్యార్థులు 430కి పైగా మార్కులు సాధించారన్నారు. సీనియర్ బైపీసీ విభాగంలో ఎ.చార్మిసంజన 1000 మార్కులకు గాను 981 మార్కులు, పి.రూపేష్‌కుమార్ 980 మార్కులు సాధించారని వెల్లడించారు. విద్యార్థులను చైర్మన్ భాష్యం రామకృష్ణ, డైరెక్టర్ హనుమంతరావులు అభినందించారు.

ఇంటర్‌లో వివేకా కాలేజీ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-పొన్నూరు: ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పొన్నూరు పట్టణానికి చెందిన వివేక కాలేజీ ద్వితీయ సంవత్సరం విద్యార్థినీలు సూరిశెట్టి నందిని దుర్గ (986), షేక్ ఫర్వానా(984)లను బుధవారం కళాశాల ఆవరణంలో ప్రిన్సిపాల్ సుకుమార్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో ఉన్నత చదువులలో అత్యుత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. కళాశాల ఉపాధ్యాయులతో పాటు పలువురు విద్యార్థులు నందిని దుర్గ, షేక్ ఫర్వానాను అభినందించారు.

ఇంటర్‌లో ప్రతిభ కళాశాలల విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-మాచర్ల: ప్రథమ, ద్వితీయ ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలలో పల్నాడు ప్రతిభ జూనియర్ కళాశాలల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినట్టు ఆ కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ పఠాన్ నాగూర్ వలి అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తమ కళాశాలకు చెందిన ఎంపీసీ గ్రూపు ఇమ్మడిశెట్టి మోహన్, వెంకట నరసింహారావు 985 మార్కులు సాధించి డివిజన్‌లో మొదటి స్థానంలో నిలిచారన్నారు. మాచర్ల స్థాయిలో ఎవరూ సాధించలేని అత్యధిక స్థాయి మార్కులు కొమేర అభినయ్ 982 మార్కులు సాధించడం జరిగిందని, పట్టణంలోని రెండవ ర్యాంకును ప్రతిభా కళాశాలకు చెందిన ఎ.పూజిత 981 మార్కులతో మూడవ ర్యాంకును పొందడం జరిగింది. ప్రతిభా కళాశాల విద్యార్థిని షేక్ రుబీనా సీనియర్ బైపీసీ గ్రూపులో 966 మార్కులతో పట్టణ ప్రథమ స్థానాన్ని, వైఎన్‌డీ ప్రసన్న 956 మార్కులతో ద్వితీయ ర్యాంకును పొందడం జరిగిందన్నారు. సీనియర్ ఇంటర్ సీఈసీ గ్రూపులో సీహెచ్ నవ్య 900 మార్కులతో అత్యుత్తమ ఫలితాన్ని సాధించగా, ఈ ఫలితాలలో ఎంపీసీ గ్రూపులో 900 మార్కులకు పైగా పల్నాడు కళాశాల విద్యార్థులు 25 మంది, ప్రతిభా కళాశాల విద్యార్థులు 14 మంది పొందినట్లు ఆయన పేర్కొన్నారు. విద్యార్థులను కళాశాలల చైర్మన్ మారేపల్లి లక్ష్మీనారాయణ అభినందించారు.

ఇంటర్ ఫలితాల్లో 'అర్క' ప్రభంజనం

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: ఇంటర్మీడియట్ ఫలితాల్లో 'అర్క విద్యాసంస్థలు' విద్యార్థులు విజయ కేతనం ఎగుర వేసినట్టు విద్యా సంస్థల చైర్మన్ బి శ్రీరామ్ తెలిపారు. స్థానిక అర్క కళాశాలలో జరిగిన మీడియా సమావేశంలో విద్యాసంస్థల డైరెక్టర్లు వాసు బాబు, అనిల్ కుమార్, డీన్ శ్రీనివాస్ మాట్లాడుతూ జూనియర్ ఇంటర్ విభాగంలో గోగినేని అభినవ్ 465(470) మార్కులు సాధించి టాపర్‌గా నిలిచారన్నారు. 460 మార్కులు పై బడి 14 మంది, 450 మార్కులు పై బడి 48 మంది సాధించారని అలాగే బైపీసీ విభాగంలో శామ్యూల్ నాథన్ 431(440) మార్కులు సాధించి అగ్ర భాగాన నిలువగా, 10 మంది విద్యార్థులు 420 మార్కులు పై గా సాధించటం విశేషం అన్నారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో హర్షిత్ సూర్య, షేక్ నక్ష 984(1000) మార్కులు సాధించారన్నారు. అలాగే 41 మంది 951 మార్కులు సాధించారు అని తెలిపారు. బైపీసి విభాగంలో యార్లగడ్డ ప్రణీత 987 మార్కులు సాధించి టాపర్‌గా నిలువగా 15 మంది 950 మార్కులు సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పుష్పగుచ్చాలతో సంస్థకు చెందిన డైరెక్టర్లు వెంకట ప్రసాద్, మల్లికార్జున రెడ్డి, అనిల్ కుమార్, వాసు బాబు, డీన్ శ్రీనివాసు, అధ్యాపకులు పాల్గొని వారిని అభినందించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు, అధ్యాపకులకు. సంస్థ చైర్మన్ శ్రీరామ్ ప్రత్యేక అభినందనలు తెలిపారు.

ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విజయకేతనం

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: ఇంటర్మీడియట్ పరీక్షలలో గుంటూరు ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినులు కార్పొరేట్ కళాశాలలకు ధీటుగా ఉత్తమ ఫలితాలు సాధించారని కళాశాల ప్రిన్సిపాల్, గుంటూరు ఆర్ఐఓ జి సునీత తెలిపారు. గురువారం గురువారం కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ జూనియర్ ఇంటర్ ఎంపీసీ విద్యార్థిని కే.మేఘన 1000 మార్కులకు గాను 981 మార్కులు సాధించి కళాశాల మొదటి స్థానంలో నిలబడగా, సీనియర్ బైపీసీ విద్యార్థిని ఎస్.కె.మెహతాబ్ 978(1000) మార్కులు సాధించారని తెలిపారు. సీనియర్ సిఈసి విద్యార్థిని ఎన్ హర్షిత 948(1000), సీనియర్ హెచ్ఈసి విద్యార్థిని రమ్య 963(1000), సీనియర్ ఎంఈసి విద్యార్థిని పి.కోమల్ కుమారి 962(1000) మార్కులు సాధించారన్నారు. అదే విధంగా జూనియర్ ఎంపిసి విద్యార్థిని ఎం.వెంకటగీత జ్యోతి 438(470), జూనియర్ బైపీసీ విద్యార్థిని ఎస్‌కే రిజ్వాన 418(440), జూనియర్ హెచ్ఈసీ విద్యార్థిని హెబ్సిబారాణి 443(500), జూనియర్ సీఈసీ విద్యార్థిని భవ్య గాయత్రి 434 (500) అత్యుత్తమ ఫలితాలు సాధించారన్నారు. సీనియర్ ఇంటర్మీడియట్‌లో 900 మార్కులు పైగా వచ్చిన విద్యార్థినులు 25 మంది, అలాగే జూనియర్ ఇంటర్మీడియట్‌లో 400 మార్కులు పైగా వచ్చిన విద్యార్థినులు 15 మంది ఉన్నారన్నారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినులకు స్వీట్స్, బొకేలతో కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

ఎస్ఆర్ విద్యాసంస్థల ప్రభంజనం

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించిన ఇంటర్మీడియేట్ పరీక్షా ఫలితాల్లో ఎస్ అర్ విద్యాసంస్థలు విజయ ప్రభంజనం మోగించిందని కళాశాల జోనల్ ఇంచార్జ్ పూర్ణచంద్రరావు, డీన్ అప్పిరెడ్డి, ప్రిన్సిపాల్ నిమ్మగడ్డ సురేష్, తెలియజేశారు. గురువారం స్థానిక బృందావన్ గార్డెన్స్ క్యాంపస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం వారు మాట్లాడుతూ విద్యా సంస్థలు స్థాపించిన రెండు సంవత్సరాల్లోనే జిల్లాలోని అత్యధిక స్థాయిలో పాస్ పర్సంటేజ్, ఎంపీసీ, బైపీసీలలో అత్యధిక మార్పులు సాధించి జిల్లాలోనే మొదటి స్థానంలో నిలిచిందని తెలిపారు. జూనియర్ బైపీసీ విభాగంలో సిహెచ్ పావని 439 మార్కులు, ఎస్.కె సుమయ్య 429 మార్కులు, 428 మార్కులు ఇద్దరు సాధించారు అని, సీనియర్ ఎంపీసీ విభాగంలో డి దీపిక 987 మార్కు లతో, జే అనూష 987 మార్కులు సాధించారని, సీనియర్ బైపీసీ భాగంలో జి మేఘన 985 మార్కులు, జీ సాయి తేజ 985 మార్కులు సాధించారన్నారు.

ప్రభుత్వం ఉద్యోగులకు ఇచ్చిన హామీలు నేటి వరకు నోచుకోలేదు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం: ఉద్యోగులకు ఇచ్చిన హామీలు ప్రభుత్వం నేటి వరకు అమలుకు నోచుకోలేదని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (ఏపీ జీఈఎ) జిల్లా అధ్యక్షులు సయ్యద్ చాంద్‌బాషా ఆవేదన వ్యక్తంచేశారు. ఈ మేరకు గురువారం ఏపీ జీఈఎ జిల్లా కార్యాలయం నందు ప్రభుత్వ ఉద్యోగుల జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా చాంద్‌బాషా మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తాము అధికారంలోకి వచ్చిన వెనువెంటనే సీపీఎస్‌ను రద్దు చేస్తామని చేయలేదన్నారు. అలాగే కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని చేయలేదన్నారు. పెండింగ్‌లో ఉన్న ప్రభుత్వ ఉద్యోగుల డీఏ బకాయిలను చెల్లిస్తామని చెప్పి చెల్లించలేదని, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం కల్పిస్తామని చెప్పిన మాటలు సద్దిమూటలయ్యాయని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఉద్యోగులకు రావలసిన 11వ పీఆర్సీ బకాయిలను వెంటనే చెల్లించి..జులై 1వ తేదీ నుంచి ఉద్యోగులకు రావలసిన 12వ పీఆర్సీ నిమిత్తం ఉద్యోగ సంఘాలతో ప్రభుత్వం చర్చలు ప్రారంభించాలని జిల్లా కార్యవర్గంలో పై తీర్మానాలు చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏపీ జీఈఎ జిల్లా సెక్రటరీ శివారెడ్డి, ఉపాధ్యక్షులు మహేష్ బాబు, సిటీ ప్రెసిడెంట్ నాగేశ్వరరావు, వజ్జా పెద రత్తయ్య, మంగా శ్రీనివాస్, భరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పాలిటెక్నిక్ కళాశాల వార్షికోత్సవం

విశాలాంధ్ర-పొన్నూరు: పొన్నూరు పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల వార్షికోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ముందుగా రాష్ట్ర ఇరిగేషన్ డైరెక్టర్ దాసరి నారాయణరావు జ్యోతి ప్రజ్వలన చేశారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ జిల్లాలోనే పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. అనంతరం దాసరి నారాయణరావును అధ్యాపక బృందంతో పాటు విద్యార్థులు ఘనంగా పుష్పగుచ్ఛాలు, శాలువాలతో సన్మానించారు. వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు రాష్ట్ర ఇరిగేషన్ డైరెక్టర్ దాసరి నారాయణరావు చేతుల మీదుగా బహుమతులు, ప్రశంస పత్రాలు అందించారు.

విజ్ఞాన్స్ వర్సిటీ అధ్యాపకురాలికి పీహెచ్‌డీ

విశాలాంధ్ర-గుంటూరు: విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని అడ్వాన్స్డ్ కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ విభాగానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ జోత్స్న దేవి బోడపాటికి తమ యూనివర్సటీ సీఎస్‌ఈ విభాగంలో గురువారం పీహెచ్‌డీ పట్టా అందించిందని వర్సిటీ వైస్‌చాన్స్‌లర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్ తెలిపారు. 'జాయింట్ ఆప్టిమైజేషన్ ఆఫ్ లేబుల్ గైడెడ్ ఆటో ఎన్‌కోడర్ విత్ అటెన్షన్ బేస్డ్ క్లాసిఫైర్ ఫర్ మెడికల్ ఇమేజ్ అనాలసిస్' అనే అంశంపై ఆమె పరిశోధన చేశారని తెలియజేశారు. ఈమె తన పరిశోధనలో భాగంగా మొత్తం 5 ఎస్‌సీఐ, 1 ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ పేపర్లు పబ్లిష్ చేశారని తెలియజేసారు. పీహెచ్‌డీ పట్టా పొందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ జోత్స్నదేవి బోడపాటిని వర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది అభినందించారు.

చంద్రబాబు సభకు టీడీపీ శ్రేణులు

విశాలాంధ్ర-తాడేపల్లి: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు గురువారం సాయంత్రం మేడికొండూరు మండలం గుండ్లపాలెం ఫ్యాక్టరీ ఫారం దగ్గర నిర్వహించనున్న బహిరంగ సభకు టీడీపీ సీనియర్ నాయకులు తాడేపల్లి మండల మాజీ అధ్యక్షులు కొమ్మారెడ్డి ఆధ్వర్యంలో 30 కార్లల్లో బయలుదేరి వెళ్లారు. కొమ్మారెడ్డి కిరణ్ మాట్లాడుతూ రాజధానిగా ఉన్న తాడికొండ నియోజకవర్గంలో రానున్న ఎన్నికల్లో టీడీపీని గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపైన ఉందన్నారు. చంద్రబాబు బహి రంగ సభకు వెళ్లిన వారిలో టీడీపీ నాయకులు కళ్ళం రాజశేఖర్ రెడ్డి, చిగురుపాటి సుబ్బారావు, వీరిశెట్టి శ్రీనివాసరావు, కాసేం ఖాన్, రాయపూడి కిరణ్, కంచర్ల రంగారావు ఉన్నారు.

విద్యతోనే ఉజ్వల భవిష్యత్

విశాలాంధ్ర-వట్టిచెరుకూరు: విద్య ద్వారానే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఎస్టీయూ గుంటూరు జిల్లా అధ్యక్షులు గేరా మోహనరావు అన్నారు. మండల పరిధిలోని వింజనంపాడు సీఎస్ఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 3, 4, 5 తరగతుల విద్యార్థులకు వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇన్‌చార్జ్ హెచ్‌ఎం ఎలిజిబెత్ రాణి అధ్యక్షతన ఈ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఉపాధ్యాయులు ఎలిజిబెత్ రాణి, శివకుమారి, చంద్రిక, లక్ష్మీకుమారి, సామ్రాజ్యం, నాగమల్లేశ్వరరావు పాల్గొన్నారు.

విద్యుత్ తీగలు తగిలి వరిగడ్డి దగ్ధం

విశాలాంధ్ర-యడ్లపాడు: మండలంలోని ఉన్నవ గ్రామంలో గురువారం విద్యుత్ తీగలు తగలటంతో ట్రాక్టర్‌పై వస్తున్న రూ.25 వేల విలువైన వరిగడ్డి, దాదాపు రూ.5 వేల విలువైన ట్రాక్టర్ మోకులు దగ్ధమయ్యాయి. గ్రామానికి చెందిన గొట్టం రత్నకుమారి పొన్నూరు నుంచి రూ.25 వేల వరిగడ్డిని కొనుగోలు చేసి ట్రాక్టర్‌పై ప్రత్తిపాడు మీదుగా ఉన్నవ గ్రామంలోకి వచ్చారు. గ్రామంలో ఎత్తు తక్కువగా ఉన్న విద్యుత్ సర్వీస్ వైరు వరిగడ్డికి తగిలి మంటలు చెలరేగాయి. గమనించిన డ్రైవర్ ట్రాక్టర్‌ను ఊరి వెలుపలకు తీసుకొచ్చి ట్రాక్టర్ లిఫ్టు పైకెత్తడంతో పెను ప్రమాదం తప్పింది. స్థానికుల నుంచి సమాచారం అందుకున్న చిలకలూరిపేట అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తెచ్చారు. వైర్లు తగిన ఎత్తులో ఉంటే ఈ ప్రమాదం జరిగేది కాదని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. విద్యుత్ అధికారులు వేలాడుతున్న వైర్లపై దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు.

వైసీపీలో చేరిన కోనూరు టీడీపీ నాయకులు

విశాలాంధ్ర-పెదకూరపాడు రూరల్: పెదకూరపాడు నియోజకవర్గంలో వైసీపీలో చేరికలు పెరిగాయి. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై ఎంతోమంది వైసీపీలో చేరుతున్నారు. అచ్చంపేట మండలం పరిధిలోని కోనూరు గ్రామానికి చెందిన టీడీపీ వార్డు మెంబర్ మైల వెంకటేశ్వరరావు, నాగరాజు, కోటయ్య, శివతేజ, ఏడుకొండలు వైసీపీలో చేరారు. ఎమ్మెల్యే శంకరరావు స్వయంగా కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. వైసీపీ కన్వీనర్ చిలకా చంద్రయ్య, నెల్లూరు చంద్రబాబు, సాయి రెడ్డి, జడ్పీటీసీ సభ్యులు విజయ ప్రతాపరెడ్డి, ఎంపీపీ రజిని కృష్ణానాయక్, బాష పాల్గొన్నారు.

చంద్రబాబు సభకు పెద్దసంఖ్యలో నాయకులు

విశాలాంధ్ర-ఫిరంగిపురం: గుంటూరుజిల్లా మేడికొండూరు మండలం విశదల-గుండ్లపాలెం పరిసర ప్రాంతాల్లో జరిగే మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు సభకు ఫిరంగిపురం మండలం నుంచి వేలాది మంది ప్రజలతో కలిసి నాయకులు వివిధ వాహనాల్లో తరలి వెళ్ళారని మండల టిడిపి అధ్యక్షులు మండవ నర్సింహారావు గురువారం తెలిపారు. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా మేడికొండూరు మండలంలో జరిగే కార్యక్రమానికి చంద్రబాబు పాల్గొని ప్రజలతో మాట్లాడతారని చెప్పారు. రానున్న ఎన్నికల్లో చంద్రబాబునుముఖ్యమంత్రిగా చేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలియజేశారు.

షేక్స్‌పియర్ సాహిత్యం అజరామరం

విశాలాంధ్ర-గుంటూరు: ప్రపంచ ప్రఖ్యాత ఆంగ్ల రచయిత, కవి విలియం షేక్స్‌పియర్ సాహిత్యం అజరామరమని, విద్యార్థుల మానసిక వికాసానికి ఎంతగానో దోహదపడుతుందని విజయవాడ సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ జె.నాగ మాధురి అన్నారు. స్థానిక హిందూ కళాశాల ఆంగ్ల విభాగం ఆధ్వర్యంలో విలియం షేక్స్‌పియర్ జయంతి పురస్కరించుకొని డాక్టర్ నాగ మాధురి ఆతిథ్య ప్రసంగం గావించారు. కళాశాల కార్యదర్శి మరియు కరస్పాండెంట్ డాక్టర్ చెరువు రామకృష్ణమూర్తి మాట్లాడుతూ షేక్స్‌పియర్ ఆంగ్ల భాష ఔన్నత్యాన్ని విద్యార్థులు అందిపుచ్చుకోవాలని అన్నారు. ప్రిన్సిపల్ పీఎంప్రసాద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ కేవీఎస్ దుర్గాప్రసాద్, ఏవో కాళిదాసు, ఆంగ్ల విభాగాధిపతి డాక్టర్ బాలశౌరి, అధ్యాపకులు డాక్టర్ నవీన్ కుమార్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర
పల్నాడు జిల్లా

నిరంకుశ, మతోన్మాద విధానాలపై వామపక్షాల ప్రచార యాత్ర

విశాలాంధ్ర-బొల్లాపల్లి: కేంద్ర ప్రభుత్వ నిరంకుశ, మతోన్మాద విధానాలపై ప్రజాస్వామ్య రాజ్యాంగ వ్యతిరేక విధానాలపై దేశవ్యాప్తంగా వామపక్షాల ప్రచార యాత్రలో భాగంగా గురువారం పల్నాడు జిల్లా వినుకొండ నియోజకవర్గం బొల్లాపల్లి మండలంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. వెల్లటూరు, సంగినేడుపాలెం, నాయుడుపాలెం, బొల్లాపల్లి, బండ్లమోటు, రేమిడిచర్ల, మూగ చింతలపాలెం తదితర గ్రామాలలో విస్తృతంగా కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బొల్లాపల్లి వద్ద జరిగిన ప్రచార కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చేటప్పుడు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను పూర్తిగా విస్మరించిందని, వీరు అధికారంలోకి వచ్చేటప్పుడు 2014లో ఉన్న ధరలను 100 రోజుల్లో తగ్గిస్తామని, రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధరలు రెట్టింపు చేస్తామని, నిరుద్యోగులకు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని, విదేశాలలో ఉన్న నల్లధనాన్ని మన దేశానికి తెప్పించి మన దేశ ప్రజల ఖాతాలో ఒక్కొక్కరికి రూ.15 లక్షలు వేస్తానని, వీటిలో ఏది అమలు జరుపకపోగా దేశంలో ఉన్న నల్లధనాన్ని వెలికితీస్తామని కొత్త రూ.2 వేల నోట్లు తెచ్చారని అన్నారు. అవి అంబానీ, ఆదానీ లాంటి వారికి ఇంకా ఎక్కువ నల్లధనాన్ని దాచిపెట్టుకోవడానికి ఉపయోగపడ్డాయన్నారు. దేశంలో రైతాంగానికి తీరని అన్యాయం చేసే మూడు రైతు వ్యతిరేక చట్టాలు తెచ్చారని, దీనిని గమనించిన భారతదేశ రైతాంగం సంవత్సరం పాటు చారిత్రక పోరాటం చేసిన నేపథ్యంలో నరేంద్ర మోదీ దేశ ప్రజలకు క్షమాపణ చెప్పి మూడు రైతు వ్యతిరేక నల్లచట్టాలు వెనక్కి తీసుకున్నారని శ్రీనివాసరావు అన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇస్తామని, రాజధానికి ప్రత్యేక నిధులు ఇస్తామని, విశాఖ రైల్వే జోన్, కడప స్టీల్ ఫ్యాక్టరీ, వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక నిధులు ఇస్తామని చెప్పిన మోదీ విభజన హామీలు అమలు చేయుటలో పూర్తిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని విస్మరించారని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అధికారంలోకి వస్తే ధరలు తగ్గిస్తానని, కరెంటు చార్జీలు పెంచనని, ఉద్యోగాలు కల్పన చేస్తానని, రాష్ట్ర అభివృద్ధిని పరుగులు పెట్టిస్తానని, పోలవరం ప్రాజెక్టును 2021లోనే పూర్తి చేస్తానని, కడపలో స్టీల్ ఫ్యాక్టరీ నిర్మిస్తానని, రాష్ట్రానికి ప్రత్యేక హోదా సాధిస్తానని అనేక మాటలు రాష్ట్ర ప్రజలకు చెప్పి అధికారంలోకి వచ్చి వీటిని కూడా పూర్తిగా విస్మరించి రాష్ట్రంలో పన్నుల భారాలు మోపి సామాన్య ప్రజలు వాడుకునే నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెంచి ప్రజల నడ్డివిడిచారని అన్నారు. ప్రజలకు తాయిలాలు పంచినట్లు బటన్ నొక్కుతూ కూర్చున్నారని, రాష్ట్ర అభివృద్ధి అడుగంటిపోయిందన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి లేదని, పరిశ్రమలు లేవని, నిరుద్యోగులకు ఉద్యోగాలు లేవని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఈ నేపథ్యంలో నరేంద్ర మోదీ, జగన్‌మోహన్ రెడ్డిల జోడి ఆంధ్ర రాష్ట్రానికి తీరని ద్రోహం చేశారని వచ్చే ఎన్నికల్లో వీరిద్దరిని కూడా అధికారంలోకి రాకుండా వామపక్షాలు లౌకికవాద శక్తుల్ని కూడగట్టి కచ్చితంగా నిలువరిస్తామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో సీపీఐ బొల్లాపల్లి మండల కార్యదర్శి పిన్నబోయిన వెంకటేశ్వర్లు, షేక్ సైదా వలి, మల్లికార్జునరావు, యోహాను నాగేశ్వరరావు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీ ఆస్తులు అన్యాక్రాంతం కానివ్వం: బొల్లా

విశాలాంధ్ర-వినుకొండ: పట్టణం లోని వైసీపీ కార్యాలయంలో ముస్లిం మైనార్టీ సోదరుల సమావేశంలో వినుకొండ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మ నాయుడు పాల్గొన్నారు. మైనార్టీల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నామని, అందుకు పట్టణంలోని యస్.యస్.పి కాలనీ లో మైనార్టీ స్కూల్, కాలేజీ, హాస్టల్ తో పాటుగా షాదీ ఖానా నిర్మాణం చేసుకొనేందుకు ప్రభుత్వం తరపున అనుమతులు తీసుకున్నామని, త్వరలోనే 5.50 ఎకరాల్లో నిర్మాణ పనులను మెదలు పెట్టనున్నామని తెలిపారు. ఈ సందర్భంగా పార్టీలకు అతీతంగా ముస్లిం మత పెద్దలు అందరూ కలిసి వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు కి వారి భూములను అన్యాక్రాంతం నుంచి కాపాడాలని వినతిపత్రం అందజేశారు. వినుకొండ పట్టణ ముస్లిం మత పెద్దలు, మైనారిటీ సోదరులు పాల్గొన్నారు.

విశ్రాంతి ఉద్యోగుల నూతన కార్యవర్గం

విశాలాంధ్ర-వినుకొండ: స్థానిక విశ్రాంతి ఉద్యోగుల సేవా సంఘం కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు పల నాడు జిల్లా నరసరావుపేట అధ్య క్షుడు మానం సుబ్బారావు తెలియ జేశారు. సంఘ అధ్యక్షులుగా గాదె కృష్ణ రెడ్డి, గౌరవాధ్యక్షులుగా అవ్వారు కోటేశ్వర రావు, కార్యదర్శిగా కాళ్ళ కృష్ణమూర్తి కోశాధికారిగా కోట వీర రాఘవయ్య సహ అధ్యక్షులుగా భువనగిరి సుబ్రహ్మణ్యం ఉపాధ్యక్షులుగా దాసరి అమ్మయ్య, ఊడిగ గురవయ్య, ఎడవల్లి వెంకటసుబ్బయ్య శర్మ, సంయుక్త కార్యదర్శులుగా చిలం చర్ల సుబ్బారావు , బొల్లినేని కొండయ్య , మానే పాటి సుబ్బారెడ్డి , తదితరులను కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన సభ్యుల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. వీరికాల పరిమితి మూడు సంవత్సరముల పాటు ఉంటుందని అన్నారు. 2023 సంవత్సరం లో పెన్షనర్లు ఎన్నుకున్నట్టు తెలియజేసే లైఫ్ సర్టిఫికెట్లను మరియు ప్రభుత్వ ఉత్తర్వులు నెంబర్ 7 ఆర్థిక శాఖ 11- 1- 2023 ప్రకారం ప్రతి పెన్షనరు ఈ కేవైసీ నీ పూర్తి చేసి వెంటనే ఎస్. టి. ఓ వారి కార్యాలయంలో దాఖలు చేయవలసిందిగా కోరారు.

డ్రైనేజీలో నిలిచిన మురుగు తొలగింపు

విశాలాంధ్ర-దుర్గి: మండల పరిధిలోని అడిగొప్పల గ్రామ పంచాయతీ కారంపూడి-దుర్గి ఆర్ అండ్ బీ ప్రధాన రహదారి డ్రైనేజీ చెత్తాచెదారంతో నిండి మురుగు నిలిచిపోయింది. దీంతో పంచాయతీ సెక్రటరీ ఆర్ఎండీ హాఫీజుద్దీన్ గురువారం పారిశుద్ధ్య కార్మికులతో మురుగు తొలగింపు చర్యలు తీసుకున్నారు. చర్చి దగ్గర నుంచి నాగార్జున సాగర్ కుడికాల్వ వరకు డ్రైనేజీలో ఉన్న చెత్తాచెదారం తొలిగించి మురుగునీరును నిల్వ ఉండకుండా శుభ్రపర్చడమే కాకుండా రోడ్డుకు ఇరువైపులా ఉన్న ముళ్ళచెట్లను తొలిగించి వాహనదారులకు రోడ్డు ఇబ్బందులు తొలిగించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

కోడెల ఆత్మహత్యకు చంద్రబాబే కారణం

విశాలాంధ్ర-సత్తెనపల్లి: టీడీపీ అధినేత చంద్రబాబుకి మంత్రి అంబటి రాంబాబు కౌంటర్ ఇచ్చారు. చంద్రబాబు సత్తెనపల్లి సభ అట్టర్ ఫ్లాప్ అయిందని అన్నారు. సత్తెనపల్లిలో మంత్రి అంబటి గురు వారం మీడియాతో మాట్లా డుతూ 'సత్తెనపల్లి సభకు జనం రాకపోయినా అద్భుతం అనడం చంద్రబాబు ఖర్మ. చంద్ర బాబు సభకు జనం నుంచి స్పందన కరువైంది. చంద్రబాబు ఒక ముసలి సైకో. అధికారం లేకుండా ఉండలేని సైకో చంద్రబాబు. ఆయన ఒక్క నిజమైనా చెప్పారా.. అన్నీ అబద్ధాలే. చంద్రబాబును మించిన సైకో ఈ రాష్ట్రంలో ఎవరూ లేరు. రెక్కల కష్టంలో పార్టీని నిలబెట్టిన జగన్ అనర్హులా?. చంద్రబాబు, నారా లోకేష్ మాత్రమే అర్హులా? అన్ని ప్రశ్నించారు. 40 ఏళ్ల రాజకీయ జీవితంలో చంద్రబాబు.. నువ్వు పేదల్ని ధనవంతుల్ని చేశావా?. అని నిలదీశారు. కోడెల శివప్రసాద్ ఆత్మహత్యకు చంద్రబాబే కారణం అన్ని అన్నారు. గుండెల మీద చెయి వేసి చెబుతున్నా.. బాబు కన్నా, లోకేష్ కన్నా, కోడెల కన్నా నీతిమంతుడినని అంబటి రాంబాబు అన్నారు. పోలవరం ప్రాజెక్టు జాప్యంపై చంద్రబాబు చేసిన విమర్శలను తిప్పికొట్టారు. చంద్రబాబు చేతగాని తనం వల్లనే పోలవరం జాప్యం అయిందని అన్నారు. రూ.2 వేల కోట్ల నష్టం జరిగిందని అంబటి ధ్వజమెత్తారు.

అజాతశత్రువు వెంకటరామయ్య

విశాలాంధ్ర-పెదకూరపాడు: ప్రముఖ రంగస్థల, పద్య నాటక కళాకారులు, ప్రజానాట్యమండలి నాయకులు పశువులేటి వెంకట రామయ్య అజాతశత్రువు అని పెద కూరపాడు నియోజకవర్గ ప్రజా నాట్యమండలి గౌరవ అధ్యక్షులు మునగోటి శ్రీనివాసరావు అన్నారు. మండల పరిధిలోని తమ్మవరం గ్రామానికి చెందిన ప్రజానాట్యమండలి మండల నాయకులు పసుపులేటి వెంకటరామయ్య సంస్మరణ సభ గురువారం జరిగింది. శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జిల్లా ప్రజానాట్యమండలి కార్యదర్శి ఖైరాపట్నం రామకృష్ణ మాట్లాడుతూ ప్రజానాట్యమండలి అభివృద్ధికి కృషి చేసిన వ్యక్తి వెంకటరామయ్య అని గుర్తుచేశారు. మండల నాయకులు నందిగా వెంకటరత్నం, వెంకటేశ్వరరావు, చంద్రమ్మ రాజు, మల్లేశ్వరరావు, సత్యం, రామయ్య, ఉదయ శేఖర్, గుత్తికొండ కవీశ్వరానంద స్వామి, విశ్వేశ్వరరావు గీతాలాపన పాటల కార్యక్రమం నిర్వహించారు.

మర్రిపాలెంలో గడప గడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర-యడ్లపాడు: యడ్లపాడు మండలం మర్రిపాలెం గ్రామంలో గురువారం సాయంత్రం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్య శాఖా మంత్రి విడుదల రజిని పాల్గొని ముఖ్యమంత్రి జగన ప్రభుత్వంలో ప్రజలకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ఇంటి ఇంటికి తిరిగి వివరించారు. రాచమంటి చింతారావు, వడ్డేపల్లి నరసింహారావు పాల్గొన్నారు.

టీడీపీ గెలుపును ఎవరూ ఆపలేరు

విశాలాంధ్ర-గుంటూరు: ఇదేం కర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా తాడికొండ నియోజకవర్గంలో జరిగే చంద్రబాబు నాయుడు పర్యటన నేపథ్యంలో గుంటూరు నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్ ఆధ్వర్యంలో నగరంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. కొత్తపేటలోని అర్బన్ పార్టీ కార్యాలయం నుంచి సుమారు 800 బైకులు 100 కార్లతో చంద్రబాబు పర్యటనకు నగరం నుంచి భారీ సంఖ్యలో కార్యకర్తలతో కలిసి ప్రభాకర్ బయలుదేరి వెళ్ళారు. చంద్రబాబుకు భారీ గజమాల వేసి ఘన స్వాగతం పలికారు. వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు సీఎం అవుతారని జోస్యం చెప్పారు.

ఇంటర్ ఫలితాలలో కృష్ణవేణి విజయభేరి

విశాలాంధ్ర-వినుకొండ: స్థానిక కొత్తపేటలోని కృష్ణవేణి జూనియర్ కళాశాల ఇంటర్ ఫలితాలలో మొదటి సంవత్సరము, రెండవ సంవత్సరము విద్యార్థిని విద్యార్థులు అన్ని గ్రూపులలో టౌన్ ఫస్ట్ సాధించినట్లు కరస్పాండెంట్ బొడ్డపాటి లింగారావు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూనియర్ ఎంపీసీ విభాగంలో ఎస్.కె. జహీన 470కు 464 మార్కులు సాధించి స్టేట్ మూడవ ర్యాంకు , జె కావ్య 470 మార్కులకు 464 మార్కులు సాధించి స్టేట్ మూడవ ర్యాంకు మరియు 462, 460, 458, 457 మార్కులు సాధించారు. జూనియర్ బైపీసీ విభాగంలో పి శ్రీపతి 440 మార్కులకు 433 మార్కులు సాధించి స్టేట్ నాలుగవ ర్యాంకు , ఎస్.కె మన్సూర్ 440 మార్కులకు 429 మార్కులు సాధించారు. ఇంటర్ సీ ఈ సీ లో ఎం. తిరుపతిరావు 500 మార్కులకు 470 మార్కులు టౌన్ ఫస్ట్ గా నిలిచాడు. సీనియర్ ఎంపీసీ విభాగంలో జి. మల్లేశ్వరి 1000 మార్కులకు 985 మార్కులు లతో టౌన్ ఫస్ట్ , ఏ. అనూష మార్కులకు 984 మార్కులు సాధించి టౌన్ సెకండ్ గా నిలిచారు. రమ్యశ్రీ వెయ్యి మార్కులకు 982 మార్కులు సాధించి పట్టణంలో మూడవ స్థానాన్ని దక్కించుకున్నారు. సీనియర్ బైపిసి విభాగంలో వి మల్లికార్జున నాయక్ 1000 మార్కులకు 965 మార్కులు సాధించాడు. సీనియర్ సిఇసి విభాగంలో బి శివాజీ 947 మార్కులు సాధించి టౌన్ ఫస్ట్ గా నిలిచాడు. కే పావని 900 మార్కులు సాధించింది. అని తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటుచేసిన అభినందన సభలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు కళాశాల యాజమాన్యం శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులను మెమెంటోలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు కే సాయికుమార్, బి మల్లికార్జునరావు, ప్రిన్సిపల్ ఎంవి. ఆంజనేయులు, అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

రైతులకు సాగునీరు అందించాలి

విశాలాంధ్ర-నూజెండ్ల : రైతులకు ప్రభుత్వం సాగు నీరు వెంటనే అందించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్య దర్శి ఉలవలపూడి రాము డిమాండ్ చేస్తూ ఆదివారం రైతు సంఘం ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. నాగార్జునసాగర్ కుడి కాలువ జోన్-2 పరిధిలో పామిడిపాడు బ్రాంచ్ కెనాల్ పరిధిలో వేలాది ఎకరాల్లో వరి, మొక్కజొన్న అనేక పంటలు నీళ్లు లేక ఎండిపోతున్నాయని, గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న రైతులకు సకాలంలో వర్షాలు పడకపోవడం వల్ల మొక్కజొన్న రైతులు పంటలు వేసినప్పటినుంచి తీవ్ర ఇబ్బందులకు గురికావాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఏపీ ప్రభుత్వం ఏప్రిల్ మాసం చివర వరకు నాగార్జునసాగర్ కుడి కాలువ ద్వారా సాగునీరుస్తామని తెలపటంతో ప్రభుత్వాన్ని నమ్మి రైతులు దాల్వా వరి, మొక్కజొన్న, పెసర, కూరగాయలు, అనేక వాణిజ్య పంటలను సాగు చేసుకోవడం జరిగిందన్నారు. అయితే ప్రభుత్వం ఇచ్చిన మాట తప్పి ఏప్రిల్ మాసం ఒకటో తేదీనే కుడి కాలువ కట్టేయడం జరిగిందన్నారు. రైతులకు వెంటనే సాగునీరు అందించాలని వార్త విశాలాంధ్ర దినపత్రికలో సోమవారం ప్రచురితమైంది. విశాలాంధ్రలో వచ్చిన వార్తకు ఉన్నతాధికారులు స్పందించి రైతులకు సాగునీరును అందించడం జరిగింది. అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించేలా చేసిన విశాలాంధ్ర పత్రికకు రైతులు కృతజ్ఞతలు తెలిపారు. వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించిన ఉన్నతాధికారులకు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉలవలపూడి రాము కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

బీజేపీ ప్రభుత్వాన్ని సాగనంపుదాం

విశాలాంధ్ర-నరసరావుపేట: ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీని, బీజేపీ ప్రభుత్వాన్ని సాగనంపుదామని పట్టణ ప్రజలకు సీపీఎం జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్ కుమార్, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు పిలుపునిచ్చారు. మోదీ హఠావో.. దేశ్ కి బచావో కార్యక్రమంలో భాగంగా నరసరావుపేట పట్టణంలోని చంద్రబాబు నాయుడు కాలనీలో సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో ప్రచార బేరి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ ప్రాంత ప్రజలకు వామపక్ష నాయకులు కరపత్రాలను పంపిణీ చేసి కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వివరించారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి దేశంలో నిత్యవసర సరుకులు, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు సామాన్య ప్రజలకు అందుబాటులో లేకుండా పోయాయని, కార్పొరేట్ వ్యాపార దిగజాలకు ప్రధాని నరేంద్ర మోదీ కొమ్ముకాస్తూ కేంద్ర ప్రభుత్వ సంస్థలను ప్రైవేటుపరం చేసి వారికి దారాదత్తం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యురాలు డి.శివ కుమారి, సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఉప్పలపాటి రంగయ్య, పట్టణ కార్యదర్శి వైదన వెంకట్, గుండాల హర్ష, సద్దాం హుస్సేన్, ఆదిలక్ష్మి, మీరావలి, సీపీఎం పట్టణ కార్యదర్శి ఎస్‌కే సిలార్, మస్తాన్‌వలి, బోసు, సయ్యద్, వి.నాగ ము బాష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వీరాంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవం

విశాలాంధ్ర-రెంటచింతల: రెంటచింతలలో గురువారం సువర్చాలా సమేత పంచముఖ వీరాంజనేయస్వామి ఆలయ 8వ వార్షికోత్సవ వేడుక ఘనంగా నిర్వహించారు. గురువారం ఉదయాన్నే ఆలయంలో గణపతి, నవగ్రహ, అభిషేకం, ఆకుపూజలు హనుమాన్ చాలీసా పఠనం చేశారు. ఉత్సవాలలో పాల్గొన్న భక్తులు అన్నదానం చేశారు. వేడుకల సందర్భంగా ఆలయాన్ని విద్యుత్తు తోరణాలతో తీర్చిదిద్దారు.

మాకొద్దు ఈ జీఎం

విశాలాంధ్ర-గుంటూరు: ఉద్యోగ వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న బీఎస్ఎన్ఎల్ గుంటూరు బిజినెస్ ఏరియా జనరల్ మేనేజర్(జీఎం) తమకు వద్దంటూ బీఎస్ఎన్ ఎల్ ఉద్యోగులు డిమాండ్ చేశారు. అవసరమైతే రాష్ట్ర వ్యాప్త ఉద్యమానికి వెళ్ళడానికైనా తాము సిద్ధమని హెచ్చరించారు. జీఎంను బదిలీ చేయాలని కోరుతూ గుంటూరు చంద్రమౌళి నగర్‌లోని బీఎస్ఎన్ఎల్ కార్యాలయం వద్ద ఏయూఏబీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 4వ రోజు గురువారం కొనసాగాయి. నాలుగవ రోజు దీక్షలను బీఎస్ఎన్ఎల్ రిటైర్డ్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కె.కోటేశ్వరరావు ప్రారంభించారు. బీఎస్ఎన్ఎల్ ఈయూ జిల్లా కార్యదర్శి పులి సురేష్, ఎన్ఎఫ్‌టీఈ జిల్లా కార్యదర్శి గంటా నాగేశ్వరరావు, ఎస్ఎన్ఈఏ కార్యదర్శి సాంబశివరావు, ఏఐజీఈటీఓఏ కార్యదర్శి శివరాం ప్రకాష్, ఏఐబీఎస్ ఎన్ఎల్ ఈఏ జిల్లా కార్యదర్శి నరసింహారావు, ఎస్ఈడబ్ల్యూఏ జిల్లా కార్యదర్శి ఈశ్వర్, పెన్షనర్స్ యూనియన్ నాయకులు కట్టా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

వినూత్న విద్యా బోధనతో విద్యార్థుల అగ్రస్థానం

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: విద్యాబోధనలో క్రొత్త ఒరవడిని ప్రవేశపెట్టి విద్యార్థులను తీర్చేదిద్దడం ద్వారా వారిని మేధోవంతులుగా తీర్చిదిద్దవచ్చునని ప్రజ్ఞ విద్యాసంస్థల కరస్పాండెంట్ నాయుడు చక్ర నాగ్ పేర్కొన్నారు. గురువారం స్థానిక నగరంపాలెం ప్రజ్ఞ పాఠశాలలో ఏ రోడేక్స్ ఐఐటి ఫౌండేషన్ సంస్థ 6, 7, 8 తరగతులకు ఫిజిక్స్, మ్యాథమెటిక్స్‌లో ఐదు నెలలు శిక్షణ అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందించే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల కార్యదర్శి చక్రనాగ్ మాట్లాడుతూ సాంప్రదాయ విద్యా బోధనలకు విభిన్నంగా నూతన శాస్త్రీయ విద్యా విధానం ద్వారా గ్లోబల్ విద్యార్థులుగా తీర్చిదిద్దేందుకు ప్రజ్ఞ పాఠశాల నిరంతరం కృషి చేస్తున్నదని తెలియజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నాయుడు కోటేశ్వరరావు, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థినిలకు పుస్తకాల పంపిణీ

విశాలాంధ్ర-నరసరావుపేట: పట్టణంలో రైల్వే స్టేషన్ రోడ్డులోని, పెద్ద పోస్ట్ ఆఫీస్ వద్ద వున్న ఏపీ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ గర్ల్స్ స్కూల్లో చదువుతున్న విద్యార్థినిలకు ఎంఎల్ఏ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాటసాలకు వచ్చిన శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డికి విద్యార్థినిలు ఘనస్వాగతం పలుకుతూ ఆట, పాటలతో అలరించారు. గోపిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ కమిటీ వారు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, పుడా చైర్మన్ మిట్టపల్లి రమేష్, సుబ్బారెడ్డి, సదాశివ రెడ్డి, ఈఎం స్వామి మాస్టర్, స్కూల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు స్కూలు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పల్నాడు బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులుగా మురళి

విశాలాంధ్ర-నరసరావుపేట: ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం పల్నాడు జిల్లా కార్యవర్గ సమావేశం నరసరావుపేట పట్టణంలోని రోటరీ క్లబ్ కాన్ఫరెన్స్ హాల్లో గురువారం జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కేశన శంకర్రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులుగా యమ మురళి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గౌరవాధ్యక్షులుగా అక్కిన పల్లి బాలయ్య, పెదకూరపాడు నియోజకవర్గం అధ్యక్షులుగా తిరుపతిరావు, నియోజకవర్గ అధ్యక్షులుగా నాగమల్లేశ్వరరావు, గురజాల నియోజకవర్గం అధ్యక్షులుగా కాకుమాను రమేష్ లను రాష్ట్ర అధ్యక్షులు శంకర్రావు నియమించారు. ఈ సమావేశంలో బీసీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నవరపు నాగమల్లేశ్వరరావు, అధికార ప్రతినిధి బాదు గున్నల శ్రీనివాసరావు, పల్నాడు గౌడ సంఘం నాయకులు పి సైదులు, బాలాజీ, మల్లయ్య, తిమ్మరాజు, గోలి సాంబశివరావు, అన్నపురెడ్డి మంగయ్య తదితరులు పాల్గొన్నారు.

30నాటికి నాడు నేడు పూర్తి చేయాలి

విశాలాంధ్ర-నరసరావుపేట కలెక్టరేట్: మే 30 వ తారీఖు నాటికి జిల్లాలో నాడు నేడు కార్యక్రమం కింద అభివృద్ధి చేస్తున్న పాఠశాలల పనులు పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలోని ఎస్సార్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి మండల అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు మరియు సంబంధిత సిబ్బందితో నాడు నేడు పనుల పురోగతిపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. గతవారం నిర్వహించిన సమీక్ష సమావేశం నుండి ఈ వారం వరకు నిర్వహించిన పనుల కురగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న ఐదు వారాలలో వారం వారం పనుల పురోగతిపై ప్రణాళిక బద్ధంగా పనులు చేపట్టాలని ఆయన సూచించారు. మండల అధికారులు ఎప్పటికప్పుడు పనుల పురోగతిని రోజువారి సమీక్షించుకోవాలని ఆయన సూచించారు. మరుగుదొడ్ల నిర్మాణం, వంట గదిల నిర్మాణం, అదనపు క్లాస్ రూముల నిర్మాణం, అదేవిధంగా కాంపౌండ్ వాల్ మరియు పెద్ద, చిన్న మరమ్మతుల పనులు సకాలంలో పూర్తిచేసి పాఠశాలల పున ప్రారంభోత్సవ నాటికి సిద్ధమయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎప్పటికప్పుడు పనుల పురోగతిని ఫోటోలు రూపంలో ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్, సర్వ శిక్ష అభియాన్ అధికారి విజయకుమార్, డీఆర్డీఏ పిడి బాలు నాయక్, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి వెంకటేశ్వరరావు, ఐసిడిఎస్ పిడి అరుణ, ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కౌన్సిలర్లు కోసం మున్సిపల్ చైర్మన్ ఎదురుచూపు

విశాలాంధ్ర-వినుకొండ: మున్సిపల్ సాధారణ సమావేశం బుధవారం స్థానిక కౌన్సిల్ సమావేశం హాలులో జరిగింది. ఈ సమావేశానికి మున్సిపల్ చైర్మన్ డాక్టర్ దస్తగిరి అధ్యక్షత వహించారు. 32మంది వార్డు కౌన్సిలర్లు, కోఆప్షన్ మెంబెర్స్, ఎక్సాఫీషియో మెంబర్ ఎమ్మెల్యే ఇలా మొత్తం 36మంది సభ్యులతో సమావేశం జరగవలసి వుండగా బుధవారం జరిగిన సమావేశంలో చైర్మన్ డాఎం దస్తగిరితో కలుపుకొని సమావేశానికి హాజరు అయిన సభ్యుల సంఖ్య 13 మాత్రమే, అంటే మొత్తం సభ్యులలో ముడుభాగలలో ఒకభాగం సభ్యులు మాత్రమే హాజరు అయ్యారు. వారిలో కూడా ఒకరిద్దరు మొక్కుబడిగా వచ్చి హాజరు నమోదు చేసుకొని వెళ్ళారు. సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్లు టి రాజేష్ కన్నా. బేతం గాబ్రియేలు. కౌన్సిలర్లు. మున్సిపల్ కమిషనర్ బి శ్రీనివాసులు. మేనేజర్ శ్రీనివాసరావు. డి ఈ వెంకయ్య. టి పి ఓ విజయలక్ష్మి. విద్యుత్ ఏయి సాయి తేజ. తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల కుటుంబాలను ఆదుకోవాలి

విశాలాంధ్ర-వినుకొండ: కరోనా సమయంలో ప్రాణాలను పణంగా పెట్టి విధులు నిర్వహిస్తూ కరోనా మహమ్మారి బారినపడి మృతి చెందిన జర్నలిస్టు బాధిత కుటుంబాలను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని వినుకొండ జర్నలిస్ట్ అసోసియేషన్ నాయకులు డిమాండ్ చేశారు. వినుకొండ జర్నలిస్టు స్వర్గీయ ఉప్పు మస్తాన్రావు ద్వితీయ వర్ధంతి సందర్భంగా స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద సంస్మరణ సభ నిర్వహించారు. మస్తాన్రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అల్పాహారం అందజేశారు. అలాగే స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జర్నలిస్ట్ యూనియన్ నాయకులు మాట్లాడుతూ కరోనా సమయంలో ఉమ్మడి గుంటూరు జిల్లాలో అనేకమంది జర్నలిస్టులు కరోనాతో మరణించారన్నారు. కరోనా సోకిన జర్నలిస్టులకు 50 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేస్తానని, కరోనాతో చనిపోయిన జర్నలిస్టు కుటుంబాలకు 5 లక్షల రూపాయలు పరిహారం చెల్లిస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించి నేటికీ అమలు చేయలేదన్నారు. పభుత్వం స్పందించి కరోనాతో మృతి చెందిన జర్నలిస్టు బాధిత కుటుంబాలను వెంటనే ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. వినుకొండ నియోజకవర్గం జర్నలిస్టులు యార్లగడ్డ చంద్ర శేఖర్ ఆజాద్, టి. శ్రీనివాసరావు, బొల్లా బ్రహ్మం, మల్లికార్జునరావు, సైదారావు, ఫిరోజ్, గంట కోటేశ్వరరావు, సుబ్బారావు, మర్రెడ్డి బాబు, దుర్గ పాల్గొన్నారు.

మా సీఎం సైకో అయితే... నువ్వు లోఫర్

విశాలాంధ్ర-పెదకూరపాడు: మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు మతిభ్రమించి మాట్లాడుతున్నారని, మా సీఎం జగన్‌మోహన్ రెడ్డిని సైకో అని పదే పదే ప్రతి సమావేశంలో మాట్లాడుతున్నారని, అటువంటప్పుడు మీరు లోఫర్ అని క్రోసూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ ఈదా సాంబిరెడ్డి అన్నారు. బుధవారం పెదకూరపాడులో జరిగిన రోడ్ షోలో మాజీ సీఎం చంద్రబాబు మాట్లాడిన మాటలకు గురువారం మండల వైసీపీ పార్టీ కార్యాలయంలో పలు ముఖ్య నేతలు మాట్లాడారు. వైస్ ఎంపీపీ భాషా, అచ్యుతరావు, బాబు, నల్లపాటి యోహాను, రాజు, బాజీ తదితరులు పాల్గొన్నారు.

మోడల్ పాఠశాల విద్యార్థినుల ప్రతిభ

విశాలాంధ్ర-కారంపూడి: ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సర పరీక్షా ఫలితా లలో మోడల్ పాఠశాల విద్యార్థినులు ప్రతిభ చూపారు. బైపిసిలో బచ్చు ప్రియాంక 948 మార్కులు, ఎంపిసిలో బత్తుల మైత్రి 946 మార్కులు సాధించారు. సెయింట్‌జాన్స్ పాఠ శాల విద్యార్థులు ప్రథమ సంవత్సరం ఎంపిసి 45 శాతం, బైపిసి 43 శాతం, ద్వితీయ సంవత్సరం ఎంపిసి 85 శాతం, బైపిసి 62 శాతం ఉత్తీర్ణత సాధించారు. బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థులు ప్రథమ సంవత్సరం 78 శాతం, ద్వితీయ సంవత్సరం 52 శాతం ఉత్తీర్ణత సాధించారు.

చంద్రబాబు 14 ఏళ్ల సీఎం దళితుల పుణ్యమే

విశాలాంధ్ర-ఫిరంగిపురం: మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 14ఏళ్ళు రాష్ట్ర సియంగా కొనసాగడానికి కారణం దళితుల పుణ్యమేనని తిన్నా ఇంటి వాసాలు లెక్కపెట్టి నిన్ను సియంగా నిలబెట్టినందుకు నేడు దళితులనే అవమాన పరుస్తావా అంటూ జిల్లా దళిత మహిళా నాయకురాలు ఫిరంగిపురం మండల జడ్పీటిసి దాసరి కత్తిరేణమ్మతో పాటు దళిత వైసీపీ నాయకులు చంద్రబాబుపై నిప్పులు చెరిగారు. చంద్రబాబు, నారా లోకేష్ యర్రగొండపాలెంలో దళిత మంత్రి పైన, దళితులపైన తన కార్యకర్తలతో దాడులు చేయించి దళితులను అసభ్య పదజాలంతో దూషించినందుకు గుంటూరు జిల్లా ఫిరంగిపురం దళిత వైకాపా నాయకులు స్థానిక పార్టీ కార్యాలయంలో నిరసనగా గురువారం విలేకరుల సమావేశం నిర్వహించి స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దళిత వైసీపీ నేతలు గమ్మడి చంద్రం, చిన్నప్పరెడ్డి, చిట్టా అంజిరెడ్డి, జేమ్స్, దాసరి సురేష్, రేపూడి రంజన్‌బాబు, దాసరి మెల్కియా, స్వర్ణ చిన్నప్ప, గొట్టిపాటి వెంకటేష్, సంగీతరావు, మున్నంగి సుధాకర్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, మస్తాన్ వలి, సాల్మన్ ఇశ్రాయేలు పాల్గొన్నారు.

ప్రారంభమైన కేఎల్ అడ్మిషన్స్ కౌన్సెలింగ్

విశాలాంధ్ర-తాడేపల్లి: కేఎల్ విశ్వవిద్యాలయం విజయవాడ, హైదరాబాద్ క్యాంపస్‌లలో ఇంజనీరింగ్, కోర్సుల్లో ప్రవేశానికై జాతీయ స్థాయిలో నిర్వహించిన కేఎల్ ప్రవేశ పరీక్షా ఫలితాలలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు వడ్డేశ్వరంలోని వర్సిటీ క్యాంపస్‌లో గురువారం కౌన్సిలింగ్ ప్రారంభమైంది. అలాగే పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సుల కోసం నిర్వహించిన కేఎల్ మాట్-2023లో ఉత్తీర్ణత పొందిన విద్యార్థులు కూడా కౌన్సిలింగ్‌లో పాల్గొని అడ్మిషన్స్ తీసుకున్నారు. కేఎల్ మ్యాట్ పరీక్షలో మొదటి ర్యాంకు సాధించిన శీలం జాహ్నవికి ఎంబీఏ సీటు ధ్రువీకరణను యూని వర్సిటీ ఉపకుల పతి డాక్టర్ సారధి వర్మ, కేఎల్ ఈఈఈ కన్వీనర్ డాక్టర్ సుమన్, అడ్మిషన్స్ డైరెక్టర్ డాక్టర్ జె.శ్రీనివాస రావు అందించారు. వర్సిటీ ప్రో వైస్ చాన్సలర్ డాక్టర్ ఎన్.వెంకట్ రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, కో ఆర్డినేటర్లు డాక్టర్ టీకే రామకృష్ణ, డాక్టర్ ఎం.కిషోర్ బాబు, డాక్టర్ జె.శ్రీనివాసరావు, సెంథిల్ అతిథన్, డాక్టర్ టి.పవర్ కుమార్, డాక్టర్ కె.అమరేంద్ర, డాక్టర్ ఎ.రామకృష్ణ పాల్గొన్నారు.

మహారాజశ్రీ గురజాల సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఐ.ఎ. 4/2023, ఓ.ఎస్.1/2013

బిట్వీన్

మోదుగు సీతమ్మ - పిటిషనరు/వాది

మరియు

1. ఆదూరి మరియ ప్రభాకరరెడ్డి మరియు 6 వగైరాలు - రెస్పాండెంట్స్/ప్రతివాదులు

టు ఆర్ 6 : మాదాసు ఆదినారాయణ, తండ్రి సీతారామయ్య, ఆర్/ఓ. నారాయణపురం, హెచ్/ఓ. సదికూడి గ్రామం, దాచేపల్లి మండలం.

టు ఆర్ 7 : కత్తెరపు వెంకటేశ్వరరెడ్డి, తండ్రి వెంకటరెడ్డి, ఆర్/ఓ. పిడుగురాళ్ల, (పో), (మం).

- రెస్పాండెంట్స్/ప్రతివాదులు 6,7

పై నెంబరు పిటీషనునందు, దావాయందు మిమ్మల్ని 6,7 ప్రతివాదులుగా చేర్పించమని పై పిటిషను దాఖలు చేయగా సదరు పిటిషనునందు మీకుగల ఆక్షేపణలు తెలుపుకొనుటకు శ్రీకోర్టు వారు **ది. 8-5-2023వ** తేదీకి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదారోజు **ఉదయం గం.10.30ని.లకు** మీరు స్వయంగాగాని, వకీలుద్వారా గాని హాజరయి మీకుగల ఆక్షేపణలు తెలుసుకొనగలరు. లేనియెడల సదరు పిటిషను మీ పరోక్షనందు తీర్మానించబడును.

వాయిదా తేది : 8-5-2023

కె.వి.నాగార్జున,

పిటిషనరు/వాది తరపు న్యాయవాది, గురజాల

మేడే స్ఫూర్తితో హక్కుల సాధనకు ఉద్యమిద్దాం

విశాలాంధ్ర-బాపట్ల రూరల్: కార్మికుల కనీసన వేతనాలు, సామాజిక భద్రత కల్పించడానికి ఐక్యంగా మేడే స్ఫూర్తితో ఉద్యమించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల శ్యామ్యూల్ పిలుపునిచ్చారు. సీపీఐ జిల్లా కార్యాలయంలో గురువారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్యామ్యూల్ మాట్లాడుతూ 19 వ శతాబ్దంలో కార్మికులు 16 గంటలు వెట్టి చాకిరి చేస్తూ పని ప్రదేశాలలో గాలి, వెలుతురు, నీరు సక్రమంగా లేకుండా గనుల్లో, కారాగారాల్లో అనేక ఇబ్బందులకు గురై చాలిచాలని కూలితో జీవించేవారన్నారు. ఆనాటి ప్రభుత్వాలు కార్మికులను బానిసల కంటే హీనంగా చూస్తున్నందున కార్మికులలో చైతన్యం, ప్రశ్నించేతత్వాన్ని ఆనాడు కొంతమంది చైత్యవంతులై అమెరికా దేశంలోని చికాగో పట్టణంలో సుమారు లక్ష మంది కార్మికులు సమ్మె చేస్తుంటే పోలీసు కాల్పులలో 6 మంది కార్మికులు చనిపోవడం జరిగిందన్నారు. బలిదానమైన కార్మికుల రక్తంతో తడిసిన రుమాలునే ఎర్ర జెండాగా వారు ఎగరవేస్తు దానినే మేడే జెండాగా ఈ కాలంలోని కార్మికులు గత స్మృతులను గుర్తు చేసుకుంటున్నారన్నారు. ప్రస్తుతం ఉన్న ప్రభుత్వాలు నాటి కాలం శ్రమజీవులు పోరాటాల ఫలితంగా సాధించు కొన్న హక్కులు అన్నిటిని రద్దుచేస్తూ వాటి స్థానంలో 4 లెబర్ కోడ్స్‌గా మార్చి కార్మికలను అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నారని తెలిపారు.కార్మికులు నాడు సాధించుకొన్న ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయడానికి పూనుకుందన్నారు. అనేక రంగాల్లోని కార్మికులకు నెలకు రూ. 5 వేల నుంచి 10 వేల లోపు మాత్రమే వేతనాలు ఇస్తున్నారన్నారు. పీఆర్సీ నివేదిక ప్రకారం 30 శాతం ఫిట్మెంట్ కాంట్రాక్ట్,అవుట్ సోర్సింగ్ కార్మికులకు అమలు చేస్తూ 19 వేల బేసిక్‌పై 30 శాతం ఫిట్మెంట్ అమలు చేస్తే కార్మిక వర్గానికి ఊరట లభిస్తుందన్నారు. అన్నీ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు వేతనాల అమలు, సామాజిక భద్రత తదితర డిమాండ్స్ సాధనకై మేడే స్ఫూర్తితో ఉద్యమించాలని పిలుపునిచ్చారు. శ్రమజీవులు, కార్మికులు, ఉద్యోగులు, ఉపాధ్యాయుల హక్కుల సాధన కొరకు మేడే స్ఫూర్తిగా ప్రతి ఒక్కరు భుజం భుజం కలిపి ఐక్య ఉద్యమాలు చేయడం ద్వారానే న్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ, జిల్లా వ్యవసాయ కార్మిక సంఘ కార్యదర్శి జే.బి. శ్రీధర్, బాపట్ల నియోజకవర్గ ఏఐటీయూసీ కార్యదర్శి యం.అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీల్లో ఎంపీడీవో ముఖాముఖి

విశాలాంధ్ర-బాపట్లరూరల్: మండలంలోని మూలపాలెం గ్రామంలో ఉపాధి హామీ పథకం ద్వారా పనిచేస్తున్న కూలీలతో బాపట్ల ఎంపీడీవో రాధాకృష్ణ గురువారం ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ బోలిమేర అనిల్ కుమార్ నూతనంగా ఏర్పాటు చేసిన చలివేంద్రని ఎంపీడీఓ రాధాకృష్ణ ప్రారంభించి ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఒ కోటయ్య నాయక్, పంచాయతీ కార్యదర్శి కృష్ణమూర్తి,సచివాలయం సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్ వాలంటీర్లు పాల్గొన్నారు.

సంపూర్ణ ఆరోగ్య బాధ్యత సంరక్షణ కమిటీదే

విశాలాంధ్ర-కర్లపాలెం: మండలంలో ఉన్న రక్తహీనత, చిన్నారుల సంపూర్ణ ఆరోగ్య బాధ్యత శిశు సంరక్షణ కమిటీదే అని మండల ప్రత్యేకాధికారి పులి శరత్‌బాబు, ఎంపీడీవో దాసరి రాంబాబు తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో గురువారం జరిగిన శిశు సంరక్షణ కమిటీ సమావేశంలో గర్భవతులకు రక్తహీనత, లోపపోషణపై చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిధిలో రక్తహీనతతో 38 మంది గర్భవతులు ఉండగా లోపపోషణతో ఉన్న పిల్లల్లో వయస్సుకు తగిన బరువు లేని పిల్లలు 48 మంది ఉన్నారన్నారు. అదేవిధంగా వయస్సుకు తగిన ఎత్తు లేని పిల్లలు 60 పిల్లలు ఉన్నారని వీరందరిని సచివాలయ సిబ్బందికి, అంగన్వాడీ కార్యకర్తలకు, ఏఎన్ఎంలకు, ఆశా కార్యకర్తలకు ఒకొక్క శిశువును దత్తత ఇవ్వటం జరుగుతుందన్నారు. వీరు ఎప్పటికప్పుడు పిల్లల గృహాన్ని సందర్శించి పోషకాహారం తీసుకుంటున్నారా లేదా అనే పరిశీలించి ఆనారోగ్యంతో ఉంటే పరీక్షలు చేయించి ఆరోగ్యంగా ఉండేలా చూడాల్సిన బాధ్యత వీరిదే అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్‌వైజర్లు మరకా నాగమల్లేశ్వరి, కె.శేషకుమారి, కె.జె.ఎస్ సౌజన్య, పీహెచ్‌సీ వైద్యులు రమ్యా, ఎపీఎం శ్రీనివాసరెడ్డి, ఈవోపీఆర్డీ ఎలీషాబాబు తదితరులున్నారు.

యాచకులకు ఆహారం అందజేత

విశాలాంధ్ర-కర్లపాలెం: మండలంలోని చెరువుజమ్ములపాలెంకు చెందిన జెసిఎన్ఎమ్ఎమ్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో పట్టణంలోని రథంబజార్, మార్కెట్ సెంటర్,రైల్వే స్టేషన్, శివాలయం, చీలురోడ్, ఆర్ట్స్ కాలేజీ, గుంటూరు బిడ్జి, దర్గాతో పాటు పలు చోట్ల భిక్షాటన చేసుకునే యాచకులకు సొసైటీ అధ్యక్షులు కన్నెగంటి జాన్ వెస్లీ ఆధ్వర్యంలో గురువారం పలావ్ ప్యాకెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో కె సుజాత, పౌలు రాజు, యేసు బాబు పాల్గొన్నారు.

తాగునీటి సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర-భట్టిప్రోలు: మండల కేంద్రమైన భట్టిప్రోలులోని రక్షిత మంచినీటి ప్రధాన పైపులైన్లు మరమ్మత్తుల కారణంగా గురువారం సాయంత్రం, శుక్రవారం ఉదయం భట్టిప్రోలులో త్రాగునీటి సరఫరాకు అంతరాయం ఏర్పడిందని గ్రామ సర్పంచ్ దారా రవికిరణ్మయి తెలిపారు. ప్రధాన పైపులైన్ లీక్ అయిన ప్రాంతంలో మరమ్మతులు జరుగుతున్నాయని ఈ కారణంగా అద్దేపల్లి, మార్కెట్ లోని వాటర్ ట్యాంకుల పరిదిలో నీటి సరఫరా నిలిచిపోయిందన్నారు. యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు జరుగుతున్నాయని శుక్రవారం సాయంత్రం త్రానికి త్రాగునీటి సరఫరా పునరుద్దరణ చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. సదరు వార్డులలోని ప్రజలు విసయాన్ని గమనించి సహకరించాలని రవికిరణ్మయి కోరారు.

గ్రామీణ విద్యార్థుల ఉత్తమ ఫలితాలు

విశాలాంధ్ర-భట్టిప్రోలు: ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో మండలంలోని గ్రామీణ ప్రాంత విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించి సత్తా చాటారు. మండల కేంద్రమైన భట్టిప్రోలులోని కెవిఎస్‌కె బాలికల జూనియర్ కళాశాలకు చెందిన 223 మంది విద్యార్థులు ప్రథమ సంవత్సరం పరీక్షలకు హాజరుకాగా 192 మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. ద్వితీయ సంవత్సరంలో 298 మందికి గాను 278 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించిన్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ స్వర్ణలత తెలిపారు. కొక్కిలగడ్డ రేవతి ఎంపిసి ఇంగ్లీష్ మీడియంలో 1000 మార్కులకు 965 మార్కులు, సిహెచ్ మీనాక్షి బైపిసిలో 963 మార్కులు సాధించారు. కరసాండెంట్ కత్తెర సురేష్ కుమార్ విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందించారు. అలాగే వెల్లటూరు రాఘవ జూనియర్ కళాశాల, (శ్రీ గాయత్రి అకాడమి)కి చెందిన అంబటి సాయిదుర్గా గణేష్ ద్వితీయ సంవత్సరంలో ఎంపిసి ఇంగ్లీష్ మీడియంలో 964 మార్కులు, ప్రథమ సంవత్సరం ఎంపిసి ఇంగ్లీష్ మీడియంలో బట్టు ఈశ్వర్ 470 కి 456 మార్కులు సాధించాడు. గాయత్రి అకాడమి డైరెక్టర్ కొండముది షణ్ముక శ్రీనివాసరావు, విద్యార్థులను అభినందించారు. స్థానిక ఎంఆర్‌ఆర్‌ఎవిఎస్ జూనియర్ కళాశాలలో ఎంపిసి ఇంగ్లీష్ మీడియం విద్యార్థి వై. చాందినీ 470 మార్కులకు 438 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ భూపతి రమేష్ విద్యార్థులను అభినందించారు.

గ్రామ పంచాయతీలకు అవార్డులు

విశాలాంధ్ర-భట్టిప్రోలు: పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా మండలంలోని 9 రకాల అంశాలపై 7 గ్రామ పంచాయతీలకు అవార్డులు దక్కాయి. అవార్డులు అందుకున్న సర్పంచ్‌లను, కార్యదర్శులను స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశపు హాలులో గురువారం ఎంపిపి డి. లలితకుమారి, జడ్పిటిసి సభ్యురాలు టి. ఉదయ భాస్కరి తదితరులు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. మండలంలోని ఆళ్ళమూడి, కోనేటిపురం, పల్లేకోన, రాచూరు, వెల్లటూరు, ఓలేరు, పెసర్లంక గ్రామాల సర్పంచ్‌లు, సంచాయతీ కార్యదర్శులు సత్కారాలను అందుకున్నారు. ఎంపిడిఓ గుమ్మా చంద్రశేఖర్, ఈఓపిఆర్‌డి సిహెచ్ శేఖర్, వైస్ ఎంపిపిలు కౌతరపు పిచ్చయ్యశాస్త్రి, ఎం. ఉషారాణి, ఎంపిటిసి సభ్యులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఉచిత మజ్జిగ పంపిణీ

విశాలాంధ్ర-వేటపాలెం: సెంయిట్ అన్స్ కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, జాతీయ సేవా విభాగం ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణరావు తెలిపారు. కళాశాల జాతీయ సేవ విభాగము వారి వారోత్సవాలలో సందర్భంగా నాలుగవ రోజు గురువారం ఒంగోలు - చీరాల బైపాస్ హైవే పై ఉచితంగా మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించినట్లు కళాశాల ప్రధానోపాధ్యాయుడు మోయిద వేణుగోపాల్ రావు తెలిపారు. ఈ సందర్భంగా పరిసర గ్రామాల ప్రజలకు ,హైవే పై ప్రయాణించే ప్రయాణికులకు, విద్యార్థులకు ఎండాకాలంలో వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించి హైవేపై ప్రయాణించే ప్రయాణికులకు ఉచిత మజ్జిగ పంపిణీ నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవ విభాగం ప్రోగ్రాం కన్వీనర్ డి జ్యోతి స్వరూప్ ఆధ్వర్యంలో జరిగింది. ఎన్.ఎస్.ఎస్. కోఆర్డినేటర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

డాక్యుమెంట్ పోయినది

నేను అనగా **శేరు కమలకుమారి, w/o. సీతారామయ్య** తెలియజేయునది ఏమనగా, రేపల్లె ఎస్.ఆర్.ఓ వద్ద రిజిష్టర్ కాబడిన లింకు డాక్యుమెంట్ నెం. **3961/2005** క్రింద రేపల్లె ఎస్.ఆర్.ఓ వద్ద డాక్యుమెంట్ నెం. **783/2016** ద్వారా **16-03-2016** వ తేదీన రిజిస్టర్ కాబడిన ఎక **0.03** సెంట్ల విస్తీర్ణానికి సంబంధించిన సేల్‌డీడ్ నేను తాలూకా సెంటర్ నుండి మా ఇంటికి వెళుతుండగా మార్గమధ్యంలో పోయినవి. దీని డూప్లికేట్ కొరకు సంబంధిత అధికారులకు దరఖాస్తు చేయడమైనది. ఈ డాక్యుమెంట్‌ను ఏ బ్యాంకు లోను డిపాజిట్ చెయ్యలేదు మరియు తనఖా ఉంచలేదని తెలియజేయడమైనది. ఈ డాక్యుమెంట్ దొరికిన వారు **8498031039** నెం సంప్రదించగలరని కోరుతున్నాను.

గ్రంధాలయానికి పుస్తకాలు వితరణ

విశాలాంధ్ర-అద్దంకి: మద్దిపాడుకు చెందిన విశ్రాంత గ్రంథ పాలకులు గంగిశెట్టి నరసింహారావు తను సేకరించిన రూ10వేలు విలువచేసే 108 గ్రంథాలను గురువారం స్ధానిక సృజన సాహితీ సంస్థ ఆధ్వర్యంలో అద్దంకి శాఖా గ్రంథాలయానికి వితరణ చేశారు. ఈసందర్భముగా దాత నరశింహారావు మాట్లాడుతూ తెలుగు భాష మీద అభిమానంతో రాబోయే యువతరానికి ఉపయోగపడేందుకు పుస్తకాలను గ్రంథాలయానికి అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సృజన అధ్యక్షులు గాడేపల్లి దివాకరదత్తు,కార్యదర్శి కేశమటం అనిల్‌కుమారసూరి,విశ్రాంత ఆర్జెడి దేవపాలన,జ్యోతి చంద్రమౌళి,గ్రంధపాలకులు చుండూరి సుగుణారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలాల పరిరక్షణకు చర్యలు

విశాలాంధ్ర-అద్దంకి: ప్రభుత్వ స్థలాల పరిరక్షణకు చర్యలు చేపట్టినట్లు శాప్‌నెట్ చైర్మన్ నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు.అద్దంకి పురపాలక సంఘం పరిధిలోని 20వ వార్డులో సర్వే నంబరు 19లో మున్సిపాలిటీకి కేటాయించిన ప్రభుత్వ స్థలానికి రూ 15లక్షలతో నిర్మాణం చేపట్టనున్న ప్రహరీ నిర్మాణానికి గురువారం కృష్ణచైతన్య భూమిపూజ నిర్వహించారు. ఈసందర్భముగా కృష్ణచైతన్య మాట్లాడుతూ అద్దంకి పట్టణంలో ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతం కాకుండా అధికారులకు తగిన సూచనలు ఇచ్చినట్లు తెలిపారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఎల్,ఎస్తేరమ్మ, వైస్‌చైర్మన్ దేసు పద్మేష్,వార్డు కౌన్సిలర్ గుంజి కోటేశ్వరరావు,మున్సిపల్ ఏఈ రోహిణి తదితరులు పాల్గొన్నారు.

భూహక్కు రీసర్వే ద్వారా భూసమస్యలు పరిష్కారం

విశాలాంధ్ర-అద్దంకి; జగనన్న శాశ్వత భూహక్కు రీసర్వే ద్వారా భూసమస్యలు పరిష్కారం అవుతాయని శాప్‌నెట్ చైర్మన్ నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు.అద్దంకి పట్టణానికి సంబందించి జగనన్న శాశ్వత భూహక్కు రీసర్వే పనులను గురువారం స్ధానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో కృష్ణచైతన్య డ్రోన్ కెమేరాను ఎగురవేసి ప్రారంభించారు.సర్వే పనులకు వస్తున్న సిబ్బందికి సహకారం అందించాలని కృష్ణచైతన్య పట్టణ ప్రజలను కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఎల్,ఎస్తేరమ్మ, వైస్ చైర్మన్ దేసు పద్మేష్,సర్వే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మావోయిస్టుల దాడి అమానుషం

విశాలాంధ్ర-బాపట్లటౌన్: దేశంలో శాంతి భద్రతలను, ప్రజల ఆస్తి పాస్తులకు భద్రతను కల్పిస్తూ రక్షణ కవచంగా నిలుస్తూ ప్రాణాలర్పించిన పోలీస్ అమర వీరులకు జిల్లా కాంగ్రెస్ పార్టీ నివాళులు తెలియపరుస్తూ మావోయిస్టు దాడిలో మృతి చెందిన పోలీస్ కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసింది. గురువారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు విలేకరుల సమావేశం నిర్వహించి దేశంలో భద్రత, అంతర్గత రక్షణను కాపాడలేని మోడీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలను గుప్పించారు. చత్తీస్‌గడ్ రాష్ట్రంలో జరిగిన అమానుషకాండకు బిజెపి పరిపాలన విధానమే ప్రధాన కారణమని విమర్శించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించకుండా పర్వేక్షిస్తున్న పోలీసులపై మావోయిస్టులు దాడి అమానుషమన్నారు. ఇకపై ఏ రక్షక భటుడు కూడా ఎటువంటి ఘటనలు చోటు చేసుకోకుండా ప్రభుత్వం ప్రతిష్ట చర్యలను చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ సెల్ నాయకులు పటాన్ రాజేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకులు కట్ట లాజర్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్వీఆర్ కుమార్, పార్టీ మహిళా నాయకురాలు దండు రేణుక, ధోనిపూడి రవిబాబు, బక్క రోశయ్య, తదితరులుపాల్గొన్నారు.

ఓటరు జాబితాలపై టీడీపీ శిక్షణా తరగతులు

విశాలాంధ్ర-రేపల్లె: ఓటరు జాబితాలపై బూత్ కమిటీ సభ్యులు అవగాహన కలిగి ఉండాలని శాసన సభ్యులు అనగాని సత్య ప్రసాద్ సూచించారు. తెలుగుదేశం పార్టీ సంస్థాగత విషయంలో భాగంగా గురువారం పట్టణంలోని వీరవల్లి కోటయ్య ఫంక్షన్ హాలులో నిర్వహించిన ఇంటిగ్రేటెడ్ శిక్షణా తరగతులను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పంతాని మురళీధరరావు, రాష్ట్ర మహిళ కార్యదర్శి దున్న జయప్రద, నాగేశ్వరరావు, సూరగాని శాంతికుమార్, రాజశేఖర్, చైతన్య కుమార్, మానం శ్రీనివాస్ నాలుగు మండలాల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్,యూనిట్ ఇంచార్జ్ , గ్రామ పార్టీ అధ్యక్షులు, బూత్ ఇంచార్జ్‌లు పాల్గొన్నారు.

భగీరథ ప్రయత్నం ఆదర్శనీయం

విశాలాంధ్ర-బాపట్ల: లక్ష్యసాధనకు భగీరథమహర్షి చేసిన ప్రయత్నం దేశ సమాజానికే ఆదర్శనీయమని జిల్లా సంయుక్త కలెక్టరు చామకూరి శ్రీధర్ అన్నారు. భగీరథ మహర్షి జయంతి కార్యక్రమం బి.సి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం స్థానిక కలెక్టరేట్‌లోని స్పందన సమావేశ మందిరంలో జరిగింది. మందిరంలో ఏర్పాటు చేసిన భగీరథ మహర్షి చిత్రపటానికి జిల్లా సంయుక్త కలెక్టరు శ్రీధర్, డి.ఆర్.ఓ కె.లక్ష్మీశివజ్యోతి, పలువురు పుష్పమాలలతో ఘనంగా నివాళులర్పించారు. విజయాల కోసం ప్రయత్నించే ప్రతి ఒక్కరూ భగీరథ మహర్షిని స్ఫూర్తిగా తీసుకోవాలని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా భగీరథ మహర్షి జయంతి కార్యక్రమం నిర్వహించడం శుభపరిణామమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బి.సి సంక్షేమశాఖ అధికారిణి కల్పన, కలెక్టరేట్ ఏ.ఓ సుశీల, సగరసంఘం జిల్లా అధ్యక్షులు ఆర్. సుబ్బారావు, వి.శ్రీనివాసరావు, జి.పోతురాజు, ఎన్. శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికాభివృద్ధి బాధ్యత వైద్యాధికారులదే

విశాలాంధ్ర-బాపట్ల: పశుపోషకుల ఆర్థికాభివృద్ధికి తోడ్పాటునందించే బాధ్యత పశు వైద్యాధికారులపై ఉందని జిల్లా సంయుక్త కలెక్టర్ చామకూరి శ్రీధర్ చెప్పారు. ప్రపంచ పశువైద్య దినోత్సవం స్థానిక జిల్లా పశువైద్యశాఖ కార్యాలయంలో గురువారం జరిగింది. ముందుగా జ్యోతి వెలిగించి ప్రపంచ పశువైద్య దినోత్సవాన్ని జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా పశువైద్య అధికారులు, సిబ్బంది రెడ్ క్రాస్ సహకారంతో రక్తదానం చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, పంపిణీ చేస్తున్న పరికరాలు, యంత్రాలు, వైద్యసేవలను వివరిస్తూ ఏర్పాటు చేసిన ప్రదర్శనను జె.సి. ప్రారంభించారు. దీర్ఘకాలం పశువైద్యశాఖలో సేవలందించి ఉద్యోగ విరమణ పొందిన విశ్రాంత పశు సంవర్థక శాఖ అధికారులు డాక్టర్ వెంకట పున్నయ్య, వెంకటేశ్వర్లు, డాక్టర్ ఠాగూర్, జిల్లా సంయుక్త కలెక్టర్, వైద్యాధికారులు కలిసి శాలువలు కప్పి పుష్పమాలలు, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. వివిధ క్రీడల్లో విజేతలైన వైద్య అధికారులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులకు బహుమతులు అందజేశారు. వ్యవసాయ రంగంలో భాగమైన పశుసంపద వృద్ధికి పశువైద్య అధికారులు అందిస్తున్న సేవలను జిల్లా సంయుక్త కలెక్టర్ శ్రీధర్ ప్రశంసించారు. ప్రకాశం జిల్లా డి.డి. రమేష్ బాబు, తెనాలి డి.డి. కేదారేశ్వరరావు పాల్గొన్నారు.

విద్యార్థులకు కలెక్టర్ అభినందన

విశాలాంధ్ర-బాపట్ల: ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలలో బాపట్ల జిల్లాకు చెందిన విద్యార్థులు రాష్ట్రంలోనే ప్రథమ, ద్వితీయ స్థానాలలో నిలిచారని జిల్లా కలెక్టర్ పి రంజిత్ భాషా వెల్లడించారు. ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో జి.భవ్య రాష్ట్రస్థాయిలో ప్రథమంగా నిలవగా, ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో రాష్ట్ర స్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచిన ఆర్.దేదీప్య సాయిశ్రీని జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ఇంటర్మీడియట్‌లో బాపట్ల జిల్లాకు ప్రథమ, ద్వితీయ స్థానాలు తెచ్చిపెట్టిన విద్యార్థులను కలెక్టర్ గురువారం తన చాంబర్లో సత్కరించారు. రాష్ట్రస్థాయిలో బాపట్ల జిల్లాకు మంచి పేరు ప్రఖ్యాతులు తెచ్చారని ప్రశంసించారు. రాష్ట్రస్థాయిలో బాపట్లకు ప్రత్యేకత స్థానాలు లభించడం సంతోషదాయకమన్నారు. ప్రథమ సంవత్సరంలో ఎంపి సి గ్రూప్‌లో జి.భవ్య 470 మార్కులకు గాను 467 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. బైపిసిలో కె.గోపీనాథ్ 440 కి 435 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో తృతీయ స్థానం పొందారన్నారు. అలాగే ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో జిల్లాకు చెందిన ఆర్.దేదీప్య సాయిశ్రీ ఎంపీసీ గ్రూప్ లో 1,000 కి గాను 989 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచారన్నారు. ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో 54 శాతం ఉత్తీర్ణత సాధించగా, ద్వితీయ సంవత్సరంలో 65 శాతం ఉత్తీర్ణులయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో ఇంటర్మీడియట్ బోర్డ్ ఆర్ఐఓ అంజనేయులు, రాష్ట్రంలో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులు, సంబంధిత కళాశాలల అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

గంజాయి అరికట్టేందుకు పటిష్ఠ చర్యలు

విశాలాంధ్ర-బాపట్ల: జిల్లాలో గంజాయి విక్రయాలను సమూలంగా అరికట్టడానికి పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్పీ వకుల్‌జిందాల్ తెలిపారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం నుండి వర్చువల్ విధానములో జిల్లా పోలీస్ అధికారులతో గురువారం నేరసమిక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎన్‌డీపీఎస్ కేసులలో ముద్దాయిల అరెస్టులు, పీడీ చట్టం అమలు, ప్రాపర్టీ కేసులు సర్కిల్ వారీగా ఏర్పాటు చేసిన క్రైమ్ పార్టీల పనితీరు వివిధ దశల్లో ఉన్న కేసుల తీరు వివరాలను అడిగి తెలుసుకుని సమీక్షించారు. అడిషనల్ ఎస్పీ పి.మహేష్ , డి.సి.ఆర్.బి డి.ఎస్.పి జి. లక్ష్మయ్య, బాపట్ల,చీరాల, రేపల్లె డీఎస్పీలు ఏ.శ్రీనివాస్ రావు, పి.శ్రీకాంత్, టి.మురళీకృష్ణ , డి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ పి.మురళీకృష్ణ తదితరులున్నారు.

బాధ్యత భవితనిస్తే... భద్రత బతుకునిస్తుంది

విశాలాంధ్ర-మంగళగిరి: ప్రతిఒక్కరూ ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని, బాధ్యత భవితనిస్తే.... భద్రత బ్రతుకునిస్తుందన్న విషయాన్ని వాహనచోదకులు గుర్తెరగాలని గుంటూరు డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ ఎస్‌కే కరీం అన్నారు. గురువారం కాజ టోల్ ప్లాజా దగ్గర ఎస్ఆర్ఎం ఫౌండేషన్, జెమ్స్ స్కూల్ సంయుక్తంగా విద్యార్థులచే ఏర్పాటు చేసిన రోడ్డు భద్రతా అవగాహనా ర్యాలీని డీటీసీ కరీమ్ జెండా ఊపి ప్రారంభించారు. జయలక్ష్మీ మోటార్స్ సీఈవో శ్రీనాథ్, అపెక్స్ సొల్యూషన్స్ అధినేత అశోక్, ఏపీ ఎస్ఆర్ఎం స్టూడెంట్ అఫైర్స్ డైరెక్టర్ అనిల్ నిగమ్, అసిస్టెంట్ డైరెక్టర్ రేవతి, చీఫ్ లయజన్ ఆఫీసర్ పూళ్ల రమేశ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మేక్ మెమొరీస్ స్టూడియో ప్రారంభం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం: కార్పొరేటర్ పదాల సుబ్బారెడ్డి తనయుడు కార్తీక్ రెడ్డి అంకిరెడ్డిపాలెం మెయిన్‌రోడ్డులో ఏర్పాటు చేసిన మేక్ మెమొరీస్ స్టూడియోను గురువారం ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన అన్ని రకాల వసతులను పరిశీలించిన అనంతరం పెన్ను పెట్టి పార్టీ ప్రణాళికలు రచించే లేళ్ళ అప్పిరెడ్డి చేతులు గన్ను పట్టాయి. మద్దాళి గిరి, చంద్రగిరి ఏసురత్నం చేతులు గిటారు పట్టి సంగీత వీణలు మీటాయి. ఇక మేయర్ కావటి మనోహర్‌తో కలిసి అంతా కౌబాయ్ టోపీలు ధరించి అభిమానులను అలరించారు. అంకిరెడ్డిపాలెం గ్రామ పెద్దలు లేళ్ళ పెద్ద అప్పిరెడ్డి, కుర్రి సాంబిరెడ్డి, కార్పొరేటర్లు ఈచంపాటి వెంకటకృష్ణ(ఆచారి), షేక్ రోషన్, అచ్చాల వెంకటరెడ్డి, యక్కల కోటిలింగారెడ్డి, సురసాని వెంకటరెడ్డి పాల్గొన్నారు.

ప్రాధాన్యత పనులు పూర్తిచేయాలి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: జిల్లాలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హామీ ఇచ్చిన అభివృద్ధి పనులకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి వేగవంతంగా పూర్తి చేసేందుకు పటిష్ట ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని వీసీ సమావేశమందిరంలో జిల్లా పర్యటనకు వచ్చినప్పుడు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి స్థానిక ప్రజాప్రతినిధుల వినతి మేరకు హామీ ఇచ్చిన అభివృద్ధి పనుల పరోగతి, జిల్లా ప్రజాప్రతినిధులతో ముఖ్యమంత్రి అభివృద్ధి పనులపై నిర్వహించిన సమీక్షలో మంజూరు చేసిన అభివృద్ధి పనుల పురోగతిపై కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, సంయుక్త కలెక్టర్ రాజకుమారి, తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ శివనారాయణ శర్మతో కలసి అధికారులతో సమీక్ష నిర్వహించారు. సమావేశంలో సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

జగన్‌తోనే నా రాజకీయ ప్రయాణం: డొక్కా

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం: స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత రాష్ట్ర మంత్రివర్గంలో ఐదుగురు దళితులకు మంత్రి పదవులు ఇచ్చిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని వైఎస్సార్‌సీపీ గుంటూరు జిల్లా అధ్యక్షులు డొక్కా మాణిక్యవర ప్రసాద్ అన్నారు. ఒకరికి ఉప ముఖ్యమంత్రి పదవి కూడా ఇచ్చారని, శాసనమండలి చైర్మన్ పదవి, అలాగే శాసనమండలి సభ్యులు పదవులు కూడా ఇచ్చిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డికే చెల్లుతోందన్నారు. వైఎస్ జగన్‌తోనే నా రాజకీయ ప్రయాణమని, ఆయన ఏ పదవి ఇచ్చినా స్వీకరించేందుకు తాను సిద్ధంగా ఉన్నానన్నారు. రాజకీయాల నుంచి విరమించుకుంటే దళితుల సంక్షేమం కోసం త్వరలో రాజకీయ పాఠశాలను స్థాపిస్తానని పేర్కొన్నారు. ఒకవేళ పార్టీలో ఏ పదవి రాకపోయినా వైసీపీలోనే కొనసాగుతానని డొక్కా మాణిక్యవర ప్రసాద్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్ డైమండ్ బాబు, అత్తోట జోసెఫ్, ఝాన్సీ, రాజు, పి. నాగేశ్వరావు పాల్గొన్నారు.

ఆడే వంశీకి శుభాకాంక్షలు

విశాలాంధ్ర-బాపట్ల: టీడీపీ పార్లమెంట్ యువత కార్యదర్శి అడే వంశీ నూతన గృహ ప్రారంభోత్సవం పట్టణంలోని హయ్యర్ నగర్ లో గురువారం జరిగింది. ఈ సందర్భంగా టిడిపి నియోజకవర్గ ఇంచార్జి వేగేసి నరేంద్ర వర్మ, పార్లమెంట్ మహిళా నాయకురాలు పల్లం సరోజిని, నాయకులు తానికొండ దయాబాబు, జీవన్, మందపాటి అంద్రేయ, షాలెం రాజు, సలగల సురేష్ ఆడే వంశీ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

సచివాలయంతో ప్రజలకు మెరుగైన సేవలు

విశాలాంధ్ర-రేపల్లె: సచివాలయాలతో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ప్రత్యేక అధికారి విలియమ్స్ అన్నారు. మండలంలోని బేతపూడి గ్రామంలోని రెండవ సచివాలయాన్ని గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సచివాలయాల ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవలను తెలుసుకున్నారు. అనంతరం అంగన్వాడీ సెంటర్, రైతు భరోసా కేంద్రాన్ని పరిశీలించారు.

నెట్వర్క్ విస్తరణ అంశాలపై ఎస్పీతో చర్చ

విశాలాంధ్ర-బాపట్ల: జిల్లా కమ్యూనికేషన్ వింగ్‌ను రెండు రోజుల పాటు వార్షిక తనిఖీ నిర్వహించడానికి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయానికి విచ్చేసిన సౌత్ రీజియన్ కమ్యూనికేషన్ వింగ్ ఎస్పీ జె.రాజశ్రీ జిల్లా ఎస్పీ శ్రీ వకుల్ జిందాల్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛము అందజేశారు. అనంతరం నూతనంగా ఏర్పడిన జిల్లాలోని పోలీస్ స్టేషన్‌లకు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం నుండి సమాచారాన్ని అందించడానికి, స్వీకరించడానికి అవసరమైన కమ్యూనికేషన్‌కు సంబంధించిన టవర్స్ ఏర్పాటు, నెట్వర్క్ విస్తరణకు సంబంధించిన పలు అంశాలపై ఎస్పీతో చర్చించారు.

ముస్లింలు దేశ ద్రోహులు కాదు దేశ భక్తులు

విశాలాంధ్ర-చీరాల: ముస్లింలు దేశ ద్రోహులు కాదని దేశ భక్తులని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా తెలంగాణ పర్యటనలో ముస్లింలను దేశద్రోహులని మాట్లాడిన తీరును తీవ్రంగా ఖండిస్తున్నామని దళిత బహుజన పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ జిలాని అన్నారు. చీరాల తహసీల్దార్ కార్యాలయం వద్ద దళిత బహుజన పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ముస్లింలపై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా షేక్ జిలాని మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఎస్సీ,ఎస్ టీ,బీసీ,మైనారిటీలకు రిజర్వేషన్లు కల్పించారని,కులాలు,మతాల మధ్య చిచ్చు పెట్టేవిధంగా అత్యాన్నత పదవిలో ఉన్న అమిత్ షా మాట్లాడడం ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు.దేశ ప్రజలను మతాల పేరిట రెచ్చగొట్టే రాజకీయాలు మానుకోవాలని భారతదేశ జనాభాలో 40 కోట్ల మంది ముస్లింలు ఉన్నారని, దేశం కోసం ముస్లింలు అధిక సంఖ్యలో ప్రాణాలు అర్పించారన్నారు. తెలంగాణలో అధికారంలోకి వస్తే ముస్లిం రిజర్వేషన్లు రద్దు చేస్తామని అమిత్ షా చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు షేక్ బుజ్జి,అబ్దుల్ ఖాదర్,జిలాని భాషా, హబీబ్ భాయ్,అబ్దుల్ సమద్,అల్తాఫ్,రబ్బానీ,అబ్దుల్,ఇబ్రహీం, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

మతోన్మాద బీజేపీని సాగనంపుదాం

విశాలాంధ్ర-మార్టూరు: దేశ సమైక్యత సమగ్రతలకు ముప్పుగా మారుతున్న బిజెపి ప్రభుత్వాన్ని సాగనంపి దేశాన్ని కాపాడుకోవాలని వామపక్షనాయకులు పిలుపునిచ్చారు. గురువారం మార్టూరులో వీధుల వెంట తిరిగి ప్రజలకు అవగాహన కల్పించారు. రాజ్యాంగ విలువల పరిరక్షణ రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విభజన హామీల అమలు, విశాఖ ఉక్కు పరిరక్షణ మొదలగు అంశాలు అమలు జరగాలంటే వెంటనే మోడీ ప్రభుత్వాన్ని గద్దె దింపి ఇంటికి సాగనంపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపియం పార్టీ సీనియర్ నాయకులు కందిమల్ల రాంకోటేశ్వరరావు, బత్తుల హనుమంతరావు, సూరిబాబు,గాఫూర్ తదితరులు పాల్గొన్నారు.

పల్స్‌పోలియోపై అవగాహన

విశాలాంధ్ర-మార్టూరు: రోటరీ క్లబ్ ఆఫ్ మార్టూరు ఆధ్వర్యంలో జాతీయ పల్స్ పోలియో వారోత్సవాల్లో భాగంగా శ్రీ హర్షిని ఒలంపియాడ్ స్కూల్ నందు విద్యార్థులకు పోలియో మీద అవగాహన సదస్సు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు కొర్రపాటి ఖాజారావు, మాజీప్రెసిడెంట్ కాజా హుస్సేన్,తాళ్లూరి సాంబశివరావు, మద్దుమాల కోటేశ్వరరావు,శేషు బాబు, మహేంద్ర, ప్రిన్సిపాల్ గడ్డం ఆంజనేయులు, హెచ్ఎమ్ కందిమల్ల నిర్మల, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శనగల కొనుగోలు కేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర-యద్దనపూడి: మండలంలో జాగర్లమూడి గ్రామంలోని లైబ్రరీ ఆవరణం, పెట్రోల్ బంకు పక్కన ,పశు సంవర్ధక కేంద్రం ప్రక్కన శనగల కొనుగోలు కేంద్రాలను పర్చూరు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ ఆమంచి కృష్ణమోహన్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళారీ వ్యవస్థను అరికట్టేందుకు రైతుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని రైతులకు మద్దతు ధర కల్పించి శనగ ఉత్పత్తులను కొనుగోలు చేసేందుకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రైతుసోదరులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కృష్ణకుమారి, అమ్మి రెడ్డి పెరవల్లి శ్రీనివాసరావు పావులూరి వాసు దుగ్గినేని కోటేశ్వరరావు వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఉచితంగా బ్యూటీషియన్ కోర్స్

విశాలాంధ్ర-చీరాల: చీరాలలో ఉచితంగా మహిళలకు బ్యూటీషియన్ కోర్స్ నేర్పుతామని రోటరీ అధ్యక్షులు బాబురావు అన్నారు. చీరాల రోటరీ క్లబ్ ఇన్నర్ వీల్ క్లబ్‌ల సంయుక్త ఆధ్వర్యంలో రోటరీ సామాజిక భవనంలో వేసవి సెలవులు కారణంగా మే నెల 1వ తేది ఉదయం నుండి సాయంత్రం 4 గంటలకు మహిళలకు ఉచితంగా బ్యూటీషియన్ కోర్స్‌లో శిక్షణా యిప్పించబడునని ఈ సదవకాశాన్ని చీరాల ప్రాంత మహిళలు సద్వినియోగం చేసుకోవాలని బాబూరావు, సుభాషిణి తెలిపారు. పూర్తి వివరాలకు చరవణి నంబర్:98493 35881ను సంప్రదించాలని అన్నారు.

అంగన్వాడీ కేంద్రం తనిఖీ

విశాలాంధ్ర-పిట్టలవానిపాలెం: మండలంలోని మంతెనవారిపాలెం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని గురువారం మండల తహశీల్దార్ కవిత ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చిన్నారులతో కాసేపు ముచ్చటించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలకు వచ్చే చిన్నారులలో పౌష్టికాహార లోపం ఉన్న చిన్నారులను నిరంతరం పర్యవేక్షించాలని అంగన్వాడీ సిబ్బందికి సూచించారు.వారికి ప్రభుత్వ మెనూ ప్రకారం ప్రతి రోజూ భోజనం, పాలు, గుడ్లు తదితర బలవర్ధకమైన ఆహారాన్ని నాణ్యతతో అందించాలన్నారు.వేసవికాలం ఎండలు మండుతున్నందున విద్యార్థులను అంగన్వాడీ కేంద్రాన్ని వచ్చేటప్పుడు ఇంటికి తిరిగి వెళ్ళేటప్పుడు జాగ్రత్తలు తీసుకోని పంపాలని ఆయా తహశీల్దార్ ఆదేశించారు.